# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం.....!

WWW.SUBHODAYAMDAILY.COM


అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 251, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) సోమవారం - 25 - నవంబర్ - 2024


## ఉక్రెయిన్‌పై మరోమారు క్షిపణిదాడికి సిద్ధమవుతున్న రష్యా

అమెరికా, బ్రిటన్ తయారీ ఆయుధాలను తమపై ప్రయోగించడంపై రష్యా ఆగ్రహం

ఇప్పటికే ఖండాంతర క్షిపణి ప్రయోగంతో హెచ్చరికలు

మరో క్షిపణిని ప్రయోగించేందుకు తమ బలగాలు సిద్ధంగా ఉన్నాయన్న పుతిన్



అమెరికా, బ్రిటన్ తయారీ ఆయుధాలను తమ భూభాగంపై ప్రయోగించిన ఉక్రెయిన్‌పై రగిలిపోతున్న రష్యా మరో కొత్త క్షిపణి ప్రయోగానికి సిద్ధమైంది. మిగతా 2లో

## అమెరికా రెచ్చగొడుతోంది..

అగ్ర రాజ్యం అమెరికాపై సంచలన ఆరోపణలు చేశారు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్.

తమ దేశం విషయంలో శత్రుత్వ విధానం ప్రదర్శించడంలో అమెరికా ముందు స్థానంలో ఉందన్నారు.



సియోల్: అగ్ర రాజ్యం అమెరికాపై సంచలన ఆరోపణలు చేశారు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్. మిగతా 2లో

## 44 వేలు దాటిన మరణాలు

ఇజ్రాయెల్‌తో 13 నెలలుగా సాగుతున్న యుద్ధంలో మరణించిన పాలస్తీనియన్ల సంఖ్య 44,000 దాటిందని గాజా ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు.



దియర్ అల్-బలాహ్ (గాజా స్ట్రిప్): ఇజ్రాయెల్‌తో 13 నెలలుగా సాగుతున్న యుద్ధంలో మరణించిన పాలస్తీనియన్ల సంఖ్య 44,000 దాటిందని గాజా మిగతా 2లో

## చంద్రబాబుకు ఆ ఒప్పందాలను రద్దు చేసే దమ్ముందా?




వైఎస్ జగన్‌ను పతనం చేయాలనే కుట్రలో భాగంగానే చీకట్లో కాంగ్రెస్ పార్టీతో చంద్రబాబు చేతులు కలిపారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.

వైఎస్ జగన్‌పై 15 ఏళ్లుగా ఎల్లో మీడియా విషం చిమ్మనిరోజు లేదన్నారు.

గుంటూరు: వైఎస్ జగన్‌ను పతనం చేయాలనే కుట్రలో భాగంగానే చీకట్లో కాంగ్రెస్ పార్టీతో చంద్రబాబు చేతులు కలిపారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, మిగతా 2లో

## 'మహా' ఎన్నికల ఫలితాలపై
# చంద్రబాబు హర్షం

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల పై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

మహారాష్ట్రలో మహాయుతి కూటమి చారిత్రక విజయం సాధించింది: చంద్రబాబు

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

తిరుగులేని విజయం దిశగా మహాయుతి కూటమి

మోదీ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకానికి ఇది నిదర్శనమన్న చంద్రబాబు

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ కూటమి దూసుకెళుతోంది. మెజార్టీ మార్క్ దాటి 200 పైచిలుకు స్థానాల్లో లీడ్‌లో ఉంది. దాంతో బీజేపీ కార్యాలయాల్లో సంబరాలు నెలకొన్నాయి. మహారాష్ట్రలో బీజేపీ కూటమి విజయంపై మిత్రపక్ష నేతలు స్పందిస్తున్నారు. ఘన విజయం సాధించిన బీజేపీ కూటమికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ఫోన్ చేసి విష్ చేశారు. తర్వాత సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం, బీజేపీ సీనియర్ దేవేంద్ర ఫడ్నవీస్‌కు కూడా కాల్ చేశారు.



అమరావతి: మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల పై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఘన విజయం దిశగా దూసుకెళ్తున్న మహాయుతి కూటమికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి భారీ విజయం దిశగా వెళ్తోంది. ఇప్పటి వరకు వెల్లడైన ఫలితాల ప్రకారం ఆ కూటమి 215 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగతా 2లో

## జగన్‌కు అదానీ ముడుపుల వ్యవహారం



జగన్ కు అదానీ ముడుపుల వ్యవహారం ముదురుతోంది. సంచలనం రేపుతున్న సౌరవిద్యుత్ ఒప్పందానికి సంబంధించి నాటి ఇంధనశాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కీలక విషయాలను వెల్లడించారు.

అమరావతి:జగన్ కు అదానీ ముడుపుల వ్యవహారం ముదురుతోంది. సంచలనం రేపుతున్న సౌరవిద్యుత్ ఒప్పందానికి సంబంధించి నాటి ఇంధనశాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కీలక విషయాలను వెల్లడించారు.శ్రీకాంత్ చెప్పినట్లే కేబినెట్ ముందుకు ఆ ఒప్పంద పత్రాలను తీసుకెళ్లానని, మంత్రిమండలి లో దానిని ఆమోదింప చేసుకున్నారని వివరించారు. ఒప్పందం పై మిగతా 2లో

## అదానీతో ఒక్క డీల్‌లోనే 1,750 కోట్లు

ఐదేళ్లలో జగన్‌కు ఇంకెంత లంచం ముట్టిందో?

రాష్ట్రాన్ని అదానీకి బ్లాంక్ చెక్‌లా రాసిచ్చారు

ఇది రాష్ట్రానికి, వైఎస్ కుటుంబానికి అవమానం

కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేయాలి: షర్మిల


అదానీ దేశం పరువు తీస్తే.. జగన్ రాష్ట్రం పరువు తీశారని ధ్వజం

హైదరాబాద్, : 'అదానీతో చేసుకున్న ఒక్క డీల్‌లోనే జగన్‌కు రూ.1,750 కోట్ల లంచం ముట్టింది. గత ఐదేళ్లలో అదానీతో ఆయన ఎన్నో ఒప్పందాలు చేసుకున్నారు. వాటన్నింటికీ కలిపి



ఇంకెంత లంచం ముట్టి ఉంటుంది?' అంటూ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నించారు. హైదరాబాద్ లోటస్ పాండ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రాన్ని అదానీకి బ్లాంక్ చెక్కులాగా జగన్ రాసిచ్చారని, ఆంధ్రప్రదేశ్‌ను అదానీప్రదేశ్‌గా మార్చేశారని ధ్వజమెత్తారు. ఇది రాష్ట్రానికే కాకుండా.. వైఎసఆర్ కుటుంబానికీ అవమానమని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అదానీతో జగన్ చేసుకున్న ఒప్పందాలన్నింటినీ సమీక్షించాలని, వాటిపైన విచారణ జరిపించాలని సీఎం చంద్రబాబును ఆమె డిమాండ్ చేశారు. సోలార్ విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి మిగతా 2లో

## హేమంత్ సోరెన్‌కే మళ్లీ సీఎం పీఠం



- బీజేపీ ఆశలకు 'ఇండియా' కూటమి గండి
- జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి ఎలాగైనా జేఎంఎం-కాంగ్రెస్ కూటమిపై విజయం సాధించాలనే బీజేపీ ఆశలకు గండిపడింది.

న్యూఢిల్లీ: జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి ఎలాగైనా జేఎంఎం-కాంగ్రెస్ కూటమిపై విజయం సాధించాలనే మిగతా 2లో

## ఈనెల 26న మహారాష్ట్ర
# కొత్త సీఎం ప్రమాణస్వీకారం..!

### సీఎం ఎవరనేది త్వరలోనే తెలుస్తోంది: ఏక్ నాథ్ షిండే

- మోదీ వెంటే మహారాష్ట్ర: దేవేంద్ర ఫడ్నవిస్
- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఆధ్వర్యంలోని మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంపై మహారాష్ట్ర డిప్యూటీ సీఎం,బీజేపీ సీనియర్‌నేత దేవేంద్ర ఫడ్నవిస్ హర్షం వ్యక్తం చేశారు.
- 'మహాయుతి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- ముఖ్యంగా మహిళా ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు మహారాష్ట్ర అంతా ఒక్కటిగా ఉంది.



ముంబయి:మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఆధ్వర్యంలోని మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంపై మహారాష్ట్ర డిప్యూటీ సీఎం,బీజేపీ సీనియర్‌నేత దేవేంద్ర ఫడ్నవిస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం(నవంబర్23) మిగతా 2లో

## తెలంగాణ కాంగ్రెస్‌పై బండి సంజయ్ సంచలన ఆరోపణలు



- తెలంగాణ నుంచి మహారాష్ట్ర ఎన్నికల కోసం కాంగ్రెస్ డబ్బులు పంపిందని కేంద్ర మంత్రి, బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు.
- మహారాష్ట్రలో కాంగ్రెస్ ఓటమికి కారణం.. తెలంగాణ, కర్ణాటకలో పాలనేనని విమర్శించారు.
- మహారాష్ట్రలో బీజేపీ చరిత్ర సృష్టించిందని బండి సంజయ్ అన్నారు. ఎన్డీఏ కూటమికే ప్రజలు పట్టం కట్టారని చెప్పారు.

కరీంనగర్: తెలంగాణ నుంచి మహారాష్ట్ర ఎన్నికల కోసం కాంగ్రెస్ డబ్బులు పంపిందని కేంద్ర మంత్రి, బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ఓటమికి కారణం.. తెలంగాణ, కర్ణాటకలో పాలనేనని విమర్శించారు. మహారాష్ట్రలో బీజేపీ చరిత్ర సృష్టించిందని బండి సంజయ్ అన్నారు. ఎన్డీఏ కూటమికే ప్రజలు పట్టం కట్టారని చెప్పారు. మహారాష్ట్రలో మోదీ అభివృద్ధి మంత్రం పనిచేసిందని తెలిపారు.

మిగతా 2లో

## హైదరాబాద్ కు త్రాగునీరు..
# గోదావరి జలాల తరలింపుపై సీఎంతో సమీక్ష

### న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం: సీఎం రేవంత్

### ప్రియాంక గాంధీ నయా రికార్డ్! : సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి తో జలమండలి, ఇరిగేషన్ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సమీక్షలో హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి జలాలను తరలించడంపై చర్చించారు. హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి కష్టాలకు చెక్ పెట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా వేగం పెంచింది. నగర తాగునీటి అంశంపై శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో జలమండలి, ఇరిగేషన్ ఉన్నతాధికారులు సమావేశం అయ్యారు. జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జరిగిన ఈ మీటింగ్ లో హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి జలాల తరలింపుపై సీఎం సమీక్షించారు. కొండపోచమ్మ ప్రాజెక్టుల నుంచి నీటి తరలింపుపైన సమగ్ర నివేదిక తయారు చేయాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం ఆదేశించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుంది, నీటి లభ్యత పైనపూర్తి అధ్యయనం చేయాలని, రాబోయే డిసెంబర్ 1వ తేదీ వరకు మిగతా 2లో



ఘన విజయంతో ప్రియాంక పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారు

వయనాడ్ లో భారీ ఆధిక్యతలో ప్రియాంక

ఆమెకు వయనాడ్ ప్రజలు రికార్డు విజయాన్ని అందిస్తారన్న రేవంత్

గత ఎన్నికల్లో రాహుల్ కు 3.64 లక్షల ఓట్ల మెజార్టీ

## తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను గుర్తించే... మహారాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పారు



- 5 గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీని మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని వెల్లడి
- తెలంగాణలో హామీల విషయంలో మోసం చేశారని విమర్శ
- ఇది మహారాష్ట్రలో తీవ్ర ప్రభావం చూపిందన్న హరీశ్ రావు
- తెలంగాణలో కాంగ్రెస్ చేసిన మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని, అందుకే ఆ పార్టీకి ఎన్నికల్లో గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు.

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ చేసిన మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని, అందుకే ఆ పార్టీకి ఎన్నికల్లో గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 5 గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీని మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని మిగతా 2లో

శుభోదయం
సోమవారం - 25 - నవంబర్ - 2024

# ఉక్రెయిన్‌పై మరోమారు క్షిపణిదాడికి సిద్ధమవుతున్న రష్యా

ఈ విషయాన్ని ఆ దేశాధ్యక్షుడు పుతిన్ స్వయంగా వెల్లడించారు. ఉక్రెయిన్‌పై మిసైల్ ప్రయోగానికి తమ బలగాలు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఉక్రెయిన్‌లోని డ్నిప్రో నగరంపై గురువారం తాము ఒరెష్నిక్ మిసైల్‌ను ప్రయోగించినట్టు రష్యా తెలిపింది. పరస్పర క్షిపణి ప్రయోగాలతో సుదీర్ఘంగా సాగుతున్న యుద్ధంలో మరింత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పుతిన్ నిన్న డిఫెన్స్ మంత్రిత్వశాఖ అధికారులు, ఆయుధ తయారీదారులతో సమావేశమై వారిని అభినందించారు.అమెరికా సరఫరా చేసిన ఏటీఏసీఎంఎస్ క్షిపణులతోపాటు యూకే తయారీ స్టార్మ్ షాడో మిసైల్స్‌ను తమపై ప్రయోగించడంతో మండిపడుతున్న రష్యా అణ్వాయుధాలు ప్రయోగించక తప్పదన్న హెచ్చరికలు జారీచేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఖండాంతర క్షిపణి ప్రయోగంతో హెచ్చరికలు జారీచేసింది. ఉక్రెయిన్ ఇలాగే దూకుడు ప్రదర్శిస్తే మరిన్ని క్షిపణుల ప్రయోగానికి వెనుకాడబోమని హెచ్చరికలు జారీ చేసింది.

# అమెరికా రెచ్చగొడుతోంది..

తమ దేశం విషయంలో శత్రుత్వ విధానం ప్రదర్శించడంలో అమెరికా ముందు స్థానంలో ఉందన్నారు. అలాగే, కొరియా ద్వీపకల్పంలో అమెరికా ఉద్రిక్తతలను పెంచుతోందని చెప్పుకొచ్చారు.ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ తాజాగా ప్యాంగ్‌యాంగ్‌లో నిర్వహించిన మిలటరీ ఎగ్జిబిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిమ్ మాట్లాడుతూ.. అమెరికా మమ్మల్ని బాగా రెచ్చగొడుతోంది. కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలను పెంచే నిర్ణయాలు తీసుకుంటోంది. ఇంతటి ఘర్షణ వాతావరణాన్ని ఇంతకుముందు ఎప్పుడు నేను చూడలేదు. ప్రస్తుత పరిస్థితులు థర్మో న్యూక్లియర్ యుద్ధంలా మారే వరకు వెళ్లినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.కొరియా ద్వీపకల్పం ఇప్పటివరకు అణుయుద్ధ ప్రమాదాలే ఎరుగదు. అమెరికాతో చర్చలు జరిపేందుకు నేను ఎప్పుడో ముందుకు వచ్చాను. చర్చల కోసం నేను చాలా దూరం వెళ్లినప్పటికీ అక్కడి నుంచి సరైన స్పందన రాలేదు. అమెరికా.. మాపై దూకుడు, శత్రుత్వ విధానం ప్రదర్శించడంలో ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదని చెప్పుకొచ్చారు. అయితే, ట్రంప్ అధ్యక్షుడిగా కొనసాగిన సమయంలో ఆయనతో? కిమ్ మూడు సార్లు భేటీ అయ్యారు. 2018-19 మధ్య కాలంలో సింగపూర్, హనోయ్, కొరియా సరిహద్దుల్లో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చలు జరిపినా.. సఫలం కాలేదు. అనంతరం, రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఇదిలా ఉండగా.. నార్త్ కొరియా కిమ్ ఇటీవల సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. త్వరలో అమెరికాలో ట్రంప్ అధికారం చేపట్టనున్న నేపథ్యంలో కిమ్ అలర్ట్ అయ్యారు. మళ్లీ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకునే అవకాశం ఉన్న క్రమంలో నార్త్ కొరియా సైన్యం అలర్ట్‌గా ఉండాలన్నారు. దీంతో, అమెరికాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కిమ్ జోంగ్ ఉన్ ప్లాన్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే అపరిమిత సంఖ్యలో అణ్వాయుధాలను తయారు చేయాలని నార్త్ కొరియా అధికారులకు కిమ్ ఆదేశాలు జారీ చేశారు. కిమ్ ఆరర్‌తో కొరియా అధికారులు అణ్వాయుధాలపై ఫోకస్ పెట్టినట్టు సమాచారం.

# 44 వేలు దాటిన మరణాలు

ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. ఇందులో సాధారణ పౌరులు ఎంతమంది, హమాస్‌కు చెందిన వారెందరు అనేది గాజా ఆరోగ్యశాఖ ప్రత్యేకంగా లెక్కించదు. కాకపోతే మృతుల్లో సగం కంటే ఎక్కువమంది మహిళలు, చిన్నారులు ఉన్నట్లు తెలిపింది.ఇజ్రాయెల్‌తో యుద్ధం మొదలైనప్పటి నుంచి 44,056 మంది పాలస్తీనియన్లు మరణించారని, 1,04,268 గాయపడ్డారని ఆరోగ్యశాఖ తెలిపింది. వాస్తవ మృతుల సంఖ్య ఇంకా అధికంగా ఉండొచ్చని, మెడికోలు చేరుకొలేని ప్రదేశాల్లో శిథిలాల కింద చిక్కుకొని అనేక మంది మరణించారని వెల్లడించింది. మరోవైపు 17 వేల మంది పైచిలుకు హమాస్ మిలిటెంట్లను మట్టుబెట్టామని ఇజ్రాయెల్ సైన్యం చెబుతోంది. గత ఏడాది అక్టోబరు ఏడో తేదీన దక్షిణ ఇజ్రాయెల్‌పై హమాస్ ఆకస్మిక దాడితో యుద్ధం ప్రారంభమైన విషయం తెలిసిందే. హమాస్ జరిపిన ఈ మెరుపుదాడిలో 1,200 మరణించగా, 250 మంది ఇజ్రాయెల్ పౌరులను బందీలుగా పట్టుకున్నారు.

## తెలంగాణ కాంగ్రెస్‌పై బండి సంజయ్ సంచలన ఆరోపణలు

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మహా సత్య దేవాలయం ఆవరణలో ఇవాళ(శనివారం) కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గతంలో కంటే ఎక్కువ సీట్లు బీజేపీ సాధించిందని అన్నారు. కాంగ్రెస్ సీఎంలు అంతా కలిసి ప్రచారం చేసినా ఆ పార్టీని మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారం చేసిన చోట కూడా కాంగ్రెస్ ఓడిపోయిందని చెప్పారు. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని మహా ప్రజలు నమ్మలేదని. తెలంగాణ కాంగ్రెస్‌కు ఇదే గతి పడుతుందని బండి సంజయ్ విమర్శించారు.కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని అన్నారు. మహారాష్ట్రలో విజయ దంక మోగించామని ఉద్ఘాటించారు. మోదీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. సిద్ధాంతానికి వ్యతిరేకంగా శివసేన వెళ్లిందని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్‌కు ఇదే గతి పడుతుందని చెప్పారు.తెలంగాణలో ఇచ్చిన ఒక్క హామీ కూడా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశం ఇంకొకరికి ఇవ్వరని... వాళ్లలో వాళ్లే ప్రభుత్వాన్ని కూల్చుకుంటారని ఎద్దేవా చేశారు. తాము కూల్చాలని అనుకోవడం లేదని చెప్పారు. మహా ఫలితాలతో తెలంగాణ కాంగ్రెస్‌లో లకలుకలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణలో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరిగే పరిస్థితి లేదని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.


## తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను గుర్తించే...
# మహారాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పారు

ఈ ఎన్నికల ఫలితాలతో స్పష్టమైందన్నారు.తెలంగాణలో మహిళలకు రూ.2,500 ఇస్తామన్న మహాలక్ష్మి పథకం అమలు చేయకుండా మహారాష్ట్రలో రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చారని, రైతు భరోసా ఎగ్గొట్టారని, ఆసరా ఇవ్వకుండా దోఖా (మోసం) చేశారని, రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయలేదని హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ అంశాలన్నీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపాయని వెల్లడించారు.తెలంగాణ ప్రజలు మహారాష్ట్రలోని ముంబై, షోలాపూర్, పుణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తుండడం వలన కాంగ్రెస్ ఇక్కడ చేసిన మోసాల గురించి మహారాష్ట్రలో చాలా ప్రచారం జరిగిందని తెలిసిపోతోందని పేర్కొన్నారు.అలాగే, హేమంత్ సోరెన్‌పై పెట్టిన అక్రమ కేసులు, అరెస్టులు, పార్టీని చీల్చే ప్రయత్నాలను చూసిన ఝార?ండ్ ప్రజలు బీజేపీని తిప్పికొట్టారని రాసుకొచ్చారు. బీజేపీ కక్ష సాధింపు విధానాలను ప్రజలు హర్షించడం లేదని తేలిపోయిందని పేర్కొన్నారు. విజయం సాధించిన హేమంత్ సోరెన్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## చంద్రబాబుకు ఆ ఒప్పందాలను రద్దు చేసే దమ్ముందా?

వైఎస్ జగన్‌పై 15 ఏళ్లుగా ఎల్లో మీడియా విషం చిమ్మనిరోజు లేదన్నారు. జగన్ వ్యక్తిత్వాన్ని హననం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారు. ఎన్ని కుట్రలు చేస్తున్నా వాటిని జగన్ పటాపంచలు చేస్తున్నారని పేర్ని నాని అన్నారు.“రెండు పేపర్లు, పది టీవీ ఛానళ్లతో నిత్యం వైఎస్ జగన్‌పై విషం చిమ్ముతూనే ఉన్నారు. గతంలో కూడా ఇలాగే అమెరికాలో కేసులు అంటూ విషం చిమ్మారు. అయినా సరే జనం జగన్‌ను సీఎం చేశారు. ఇప్పుడు మళ్లీ విషం చిమ్మటం మొదలయింది. జగన్‌కు రూ.1750 కోట్ల లంచాలు అంటూ ఈనాడు రాసింది. సెకీతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకుంటే అవినీతా?. పైగా ఇంటర్నేషనల్‌గా జగన్ పేరు అంటూ టీడీపీ ప్రచారం చేస్తోంది. సింగపూర్ మంత్రి ఈశ్వరన్ జైలుకు వెళ్లినప్పుడే చంద్రబాబు పేరు అంతర్జాతీయంగా మార్మోగింది. మార్గదర్శి పాపాలను ఈనాడులో ఏనాడైనా రాశారా?” అంటూ పేర్ని నాని నిలదీశారు.“అదానీ చంద్రబాబును కలిస్తే ఆహాఓహో అంటూ ఈనాడు రాసింది. పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయంటూ పేజీల నిండా రాసింది. అదే అదానీ జగన్‌ను కలిస్తే పోర్టులు, మైనింగ్ అంతా అదానీకే దోచిపెడుతున్నారంటూ తప్పుడు వార్తలు రాసింది. ఇలా రాస్తే జనం నవ్వుతారని కూడా లేకుండా నిస్సిగ్గుగా వార్తలు రాసింది. కేంద్ర రంగ సంస్థ సెకీతో ఏపీ ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకుంది. రూ.2.49లకే 25 సంవత్సరాలపాటు విద్యుత్ ఇచ్చేందుకు సెకీ అంగీకరించింది. ఇందులో తప్పేముంది?” అని పేర్ని నాని చెప్పారు.

# జగన్‌కు అదానీ ముడుపుల వ్యవహారం



ఎక్కడా తాను ఒక్క సంతకం కూడా చేయలేదన్న బాలినేని.. అంతా ఒక పెద్ద మంత్రి నడిపించారన్నారు. అడపాదడపా శ్రీకాంత్ వచ్చి సెకితో ఒప్పందం అని చర్చించేవారని పూర్తి వివరాలు ఎప్పుడూ చెప్పలేదన్నారు. అలాంటి ఒప్పందం గురించి ప్రభుత్వ పెద్దలు తనకెందుకు చెబుతారని బాలినేని పెదవి విరిచారు.గత ప్రభుత్వం 25 సంవత్సరాల పాటు రూ.1,05,825 కోట్ల విలువైన 7000ల మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రానికి వచ్చే లాభ, నష్టాలు బేరీజు వేయకుండానే స్వలాభం కోసం ఈ ఒప్పందం చేసుకున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. సెకీతో ఒప్పందానికి ముందు జగన్ సర్కార్ ఎవ్వరితోనూ ఏమీ చర్చించలేదని, ఎలాంటి కసరత్తు చేయలేదని స్పష్టమవుతోంది. “జగన్ కోసం- జగన్ వల్ల - జగన్ చేత” అన్నట్టుగా పూర్తిగా ఆయన కనుసన్నల్లో, మంత్రిమండలిలో నంబర్ 2గా వ్యవహరించిన ‘పెద్ద మంత్రి’ మార్గదర్శకత్వంలో ఒప్పందం జరిగినట్లు సమాచారం. సెకితో కరెంట్ కొనుగోలు ఒప్పందంపై 2021 నవంబర్ 7న అప్పటి ఇంధనశాఖ కార్యదర్శి శ్రీకాంత్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. సెకితో ఒప్పందంపై అప్పటికే వెల్లువెత్తుతున్న తీవ్ర విమర్శలపై వివరణ ఇస్తూ ఒప్పందాన్ని సమర్థిస్తూ మాట్లాడారు. సెకి నుంచి విద్యుత్ తీసుకోవాలన్న నిర్ణయం ప్రభుత్వానిదేనన్న ఆయన సర్కార్ ఆదేశాల్నే తాము అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎన్టీపీసీ నుంచి యూనిట్ కరెంట్ రూ.1.99 చొప్పున కొనేందుకు గుజరాత్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న విషయం తనకు తెలీదని చెప్పారు. సెకి ప్రతిపాదించిన ధర ఆధారంగానే నిర్ణయం తీసుకున్నామని శ్రీకాంత్ వివరించారు.

# ‘మహా’ ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు హర్షం

ఎంవీఏ కూటమి కేవలం 60 స్థానాల్లోనే ముందంజలో ఉంది. మహాయుతి కూటమి అధికారంలోకి రావడం ఖాయం కావడంతో చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో బీజేపీ, శివసేన (షిండే), ఎన్సీపీ (అజిత్ పవార్) పార్టీలతో కూడిన మహాయుతి కూటమి (ఎన్డీయే) ప్రభంజనం సృష్టించింది. మహారాష్ట్ర అసెంబ్లీలో 288 స్థానాలు ఉండగా... మహాయుతి కూటమి 222 స్థానాల్లో ముందంజలో ఉంది. విపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి 53 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన స్థానాల్లో ఇతరుల ఆధిక్యం కొనసాగుతోంది.ఈ క్రమంలో, మహారాష్ట్ర ఎన్నికలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. మహారాష్ట్రలో చారిత్రక విజయం సాధించిన మహాయుతి కూటమికి శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం కొనసాగుతోందని చెప్పడానికి ఈ విజయమే నిదర్శనమని పేర్కొన్నారు. వ్యూహాత్మక దార్శనికత, గుణాత్మక మార్పు దిశగా ప్రభుత్వ విధానాలు, ప్రజల పట్ల ప్రేమాభిమానాలతో వికసిత్ భారత్ కు బాటలు పరుస్తున్న మోదీని ప్రజలు మరోసారి విశ్వసించారని చంద్రబాబు వివరించారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని మహాయుతి కూటమి విజయం ఖరారైపోయిన నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా కూటమికి శుభాకాంక్షలు తెలిపారు. “మహారాష్ట్రలో చారిత్రక విజయం సొంతం చేసుకున్న మహాయుతి కూటమికి శుభాకాంక్షలు. ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజలకున్న విశ్వాసానికి ఈ విజయం ప్రతిబింబంగా నిలుస్తోంది. ప్రధాని వ్యూహాత్మక దార్శనికత, విధానాలు, ప్రజల పట్ల నిబద్ధత వికసిత్ భారత్ లక్ష్యానికి బాటలు పరుస్తున్నాయి” అని చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు మహారాష్ట్ర, ఝార?ండ్ ఎన్నికల ఫలితాలు ప్రస్తుతం వెలువడుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా మహారాష్ట్ర ఫలితాల్లో బీజేపీ హవా స్పష్టంగా కనిపిస్తోంది. బీజేపీ సారథ్యంలోని మహాయుతి కూటమి మెజారిటీ మార్కుకు పైబడిన స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మరోవైపు, ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ మాత్రం కేవలం 56 స్థానాల్లో ముందంజలో ఉంది. మహాయుతి 17 స్థానాల్లో విజయ ఢంకా మోగించగా మహావికాస్ అఘాడీ ఒక స్థానంలో జయ కేతనం ఎగురవేసింది. మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యే అవసరమైన నేపథ్యంలో మహాయుతి విజయం ఖరారైపోయింది.అయితే, మహారాష్ట్రలో వెనకబడ్డ కాంగ్రెస్‌కు ఝార?ండ్ ఫలితాలు ఊరటిచ్చాయి. అక్కడి జేఎంఎం కూటమి 51 స్థానాల్లో, బీజేపీ నేతృత్వంలోని కూటమి 29 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. ఝార?ండ్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు మేజిక్ ఫిగర్ 41.ఇదిలా ఉంటే, మహారాష్ట్రలో ఎన్డీయే అఖండ విజయం నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠం ఎవరిని వరిస్తుందన్న విషయంపై చర్చ మొదలైంది. బీజేపీ నేత దేవేంద్ర ఫడణవీస్‌కు సీఎం పదవి దక్కే అవకాశాలు ఉన్నాయన్న వార్త అక్కడి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆయన సీఎం బాధ్యతలు చేపడతారని బీజేపీ నేత ప్రవీణ్ ధరేకర్ పేర్కొన్నారు. మరోవైపు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్కులే ఫడణవీస్‌తో భేటీ కానున్నారు. ఇక మహాయుతి కూటమిలోని బీజేపీ 149 స్థానాల్లో పోటీ చేయగా, శివసేన 81, ఎన్సీపీ 59 స్థానాల్లో పోటీ చేశాయి. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీలోని కాంగ్రెస్ 101, శివసేన (ఉద్ధవ్) 95 స్థానాల్లో, ఎన్సీపీ (ఎస్పీ) 86 సీట్లలో తలపడ్డాయి.మహారాష్ట్ర అసెంబ్లీ ఫలితాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. శనివారం మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఈ సందర్భంగా చంద్రబాబు మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి భారీ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ కూటమికి శుభాకాంక్షలు తెలిపారు.బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా,ఫడణవీస్, శిందేకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదు నెలల కిందట ఏపీలో కూటమి అధికారంలోకి రావడంతో కేంద్రంలో చంద్రబాబు కీలక పాత్రను పోషిస్తున్నారు. ప్రస్తుతం ఏపీలోని 25 పార్లమెంట్ స్థానాలకు గాను 21 మంది ఎన్‌డీయే సభ్యులు ఎంపీలుగా గెలిచారు.టీడీపీకి చెందిన 16 మంది, బీజేపీ నుంచి ముగ్గురు, జనసేన నుంచి ఇద్దరు, వైసీపీ నుంచి 4గురు ఎంపీలుగా గెలుపొందారు. దీంతో కేంద్రంలో ఎన్‌డీఏకు మద్దతిస్తున్న పార్టీల్లో టీడీపీ రెండోస్థానంలో ఉన్న విషయం తెలిసిందే. దీంతో టీడీపీ కేంద్ర మంత్రివర్గంలోనూ భాగస్వామ్యమై పలు కీలక మంత్రి పదవులను దక్కించుకుంది.శిశుపాలుని మాదిరిగా రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పులను ప్రజలు లెక్క గడుతున్నారని, పాపం పండే రోజు దగ్గరలో ఉందన్నారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజీల పేరిట దౌర్జన్యాలు, పేద గిరిజన, రైతుల కుటుంబాలపై అర్ధరాత్రి బందీపోట్ల మాదిరిగా వందల మంది పోలీసులతో దాడి చేయించడం, సాయిరెడ్డి, గురువారెడ్డి లాంటి వారిపై ఒత్తిడి తెచ్చి ఆత్మహత్య చేసుకునేలా చేస్తున్న రేవంత్ రెడ్డి దుర్మార్గాలకు గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. జైలులో ఉన్న 30మంది పేద గిరిజన కుటుంబాలకు కేసీఆర్ అండగా ఉన్నారని, తప్పకుండా న్యాయం ధర్మం గెలుస్తుందని, కోర్టుల్లో న్యాయపోరాటం కొనసాగిస్తామన్నారు. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల ఫలితాలతో ప్రాంతీయ పార్టీలు ఎల్లప్పుడూ భారత రాజకీయాల భవిష్యత్తుగా ఉన్నాయని..ప్రాంతీయ పార్టీల కృషి, నిబద్ధతపై రెండు జాతీయ పార్టీలు సిగ్గులేకుండా దుమ్మెత్తి పోస్తున్నాయని మండిపడ్డారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డికి ఓ సలహా అని.. మీ ప్రచారాలు, ప్రసంగాలు, బ్యాగులు, ఛాపర్లు మీ పార్టీని ఘోర వైఫల్యం నుండి కాపాడలేకపోయాయని ఎద్దేవా చేశారు. ఇప్పుడు మీరు ముఖ్యమంత్రిగా మీ ప్రాథమిక కర్తవ్యంపై దృష్టి సారించి, ఏడాది క్రితం తెలంగాణ ప్రజలకు మీరు వాగ్దానం చేసిన ఆరు హామీలను అందించగలరా? అని ప్రశ్నించారు. బలహీనవర్గాల రైతుల తరఫున పోరాటం చేసిన పాపానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జైల్లో గడపాల్సి వస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

# హైదరాబాద్ కు త్రాగునీరు..
# గోదావరి జలాల తరలింపుపై సీఎంతో సమీక్ష



టెండర్లకు వెళ్లేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సెక్రటరీ ప్రశాంత్ జె. పాటిల్ తదితరులు పాల్గొన్నారు.కాగా మూసీ ప్రక్షాళనతో పాటు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ పునరుజ్జీవనం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారు. ఈ మేరకు నగర తాగునీటి అవసరాలు తీర్చేందుకు గోదావరి మంచినీటి సరఫరా ఫేజ్-2కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ సైతం ఇచ్చింది. మల్లన్న సాగర్ నుంచి నీటిని తరలించాలని నిర్ణయిస్తూ ఇందుకోసం రూ. 5,560 కోట్లను పురపాలక శాఖ ఇప్పటికే జీవో నంబర్ 345 ను జారీ చేసిన సంగతి తెలిసిందే.వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకాగాంధీ భారీ ఆధిక్యతతో దూసుకెళుతున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందిస్తూ... వయనాడ్ ప్రజలు ఆమెకు రికార్డు స్థాయి విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఘన విజయంతో ప్రియాంకాగాంధీ పార్లమెంటులో అడుగుపెట్ట బోతున్నారని చెప్పారు. వయనాడ్ లో గత ఎన్నికల్లో రాహుల్ గాంధీకి 3.64 లక్షల ఓట్ల మెజార్టీ వచ్చింది. ఈ మెజార్టీని ప్రియాంక బ్రేక్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.వయనాడ్ లో ప్రియాంక గాంధీకి భారీ విజయం చేకూరబోతోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.దీనిపై రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. కేరళలోని వయనాడ్ ఉప ఎన్నికల కౌంటింగ్ మొదటి ట్రెండ్‌లో మా నాయకురాలు ప్రియాంక గాంధీ భారీ ఆధిక్యంలో దూసుకుపోతోందని చెప్పారు. అలాగే వయనాడ్ ప్రజలు ఈ రోజు భారీ మెజారిటీ ఇచ్చి కొత్త రికార్డ్ నమోదు చేయబోతున్నారని, ప్రియాంక గాంధీ భారీ విజయంతో పార్లమెంట్ లో అరంగేట్రం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా వయనాడ్ ఎంపీగా ఉన్న రాహుల్ గాంధీ రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక తథ్యమయ్యింది. దీంతో కాంగ్రెస్ పార్టీ వయనాడ్ ఉప ఎన్నికల్లో అభ్యర్థిగా ప్రియాంక గాంధీని నిలబెట్టింది.ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి కొత్త కార్యక్రమాలతో సాంకేతికతలో హైదరాబాద్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని కామన్వెల్త్ మీడియేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్, బయో-టెక్నాలజీ పరిశ్రమలకు పవర్ హబ్‌గా హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు.న్యాయవ్యవస్థ మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. కానీ, భారీ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉండడం న్యాయ వ్యవస్థకు సవాల్‌గా మారిందన్నారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి వేగంగా, సమర్థవంతంగా కేసుల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలు అవసరమన్నారు. మధ్యవర్తిత్వం, చర్చల ద్వారా వీలైనంత త్వరగా సమస్యలు, వివాదాలను పరిష్కరించుకోవాలి. దీనివల్ల వివాదంలో చిక్కుకున్న ఇరువర్గాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అందుకు కృషి చేస్తోన్న ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ నిర్వాహకులను రేవంత్‌రెడ్డి అభినందించారు. మీడియేషన్, ఆర్బిట్రేషన్‌ను సమన్వయం చేస్తే సమస్యలు, వివాదాలను వీలైనంత వేగంగా పరిష్కరించొచ్చన్నారు.ఐఏఎంసీ తెలంగాణకు మాత్రమే పరిమితం కాదు.. దేశం మొత్తానికి ఈ సెంటర్ ఉపయోగపడుతుంది. ఐఏఎంసీని గ్లోబల్ ఇన్వెస్టర్స్‌కు, బడా పారిశ్రామిక వేత్తలకు మాత్రమే పరిమితం చేయొద్దన్న రేవంత్.. కామన్ మ్యాన్‌కు, చిన్న సంస్థలకు కూడా ఐఏఎంసీ సేవలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. లండన్, సింగపూర్ తర్వాత ఆర్బిట్రేషన్ మ్యాప్‌లో హైదరాబాద్ ఉండటం గర్వకారణం. ఆర్బిట్రేషన్ సేవలను పేదలకు అందుబాటులోకి తీసుకురావడంపై మరో సదస్సు నిర్వహించాలని కోరుతున్నానని రేవంత్‌రెడ్డి అన్నారు.

# అదానీతో ఒక్క డీల్‌లోనే 1,750 కోట్లు

అదానీతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి, ఆయన కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరారు. అదానీ, జగన్ లంచాల బాగోతంపై అంతర్జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోందని, ఇది దేశానికి, రాష్ట్రానికి, వైఎస్ఆర్ కుటుంబానికీ అవమానమని ఆవేదన వ్యక్తం చేశారు. అదానీ దేశం పరువు తీస్తే.. జగన్ రాష్ట్రం పరువు తీశారని మండిపడ్డారు.విద్యుత్తు కొనుగోలు ఒప్పందంతో జగన్‌కు రూ.1,750 కోట్ల లంచం వస్తే.. రాష్ట్ర ప్రజలపైన మాత్రం సర్దుబాటు చార్జీల పేరుతో రూ.17 వేల కోట్ల భారం పడిందని, ఈ ఒప్పందం చేసుకున్నప్పుడు జగన్‌కు రాష్ట్ర ప్రయోజనాలు గుర్తురాలేదా? అని షర్మిల నిలదీశారు. ‘ఇదే అదానీ గుజరాత్‌లో యూనిట్ విద్యుత్తు రూ.1.99 చొప్పున ఇచ్చేలా అగ్రిమెంట్ చేసుకుంటే.. ఏపీతో మాత్రం రూ.2.49కి ఇచ్చేలా ఒప్పదం చేసుకున్నారు. ఈ లెక్కన 25ఏళ్ల ఒప్పందంతో ప్రజలపై పడే భారం రూ.లక్ష కోట్లు. లంచం కోసం డిస్కామ్‌లను, ఏపీ ప్రజలను తాకట్టు పెట్టేందుకు సిద్ధపడిన జగన్‌కు ఎక్కడుంది క్రెడిబిలిటీ?’ అని షర్మిల ప్రశ్నించారు. ‘గంగవరం పోర్టుకు సంబంధించి రూ.9వేల కోట్ల విలువజేసే ప్రభుత్వ పది శాతం వాటాను కేవలం రూ.640 కోట్లకు అదానీకి కట్టబెట్టారు. కృష్ణపట్నం పోర్టును బెదిరించి అదానీకి ఇప్పించారు. రాష్ట్రం మొత్తం బొగ్గు సరఫరా చేసే కంట్రాక్టు, బీచ్ శాండ్ మైనింగ్, విశాఖలో సబ్‌మెరైన్ కంట్రాక్టులనూ వారికే కట్టబెట్టారు’ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీపై అమెరికా అరెస్టు వారెంట్ జారీ చేసిన నేపథ్యంలోనైనా ఆయనపై ప్రధాని మోదీ చర్యలు తీసుకోవాలని, లేకుంటే అదానీ అవినీతిలో మోదీని కూడా భాగస్వామిగా భావించాల్సి వస్తుందని పేర్కొన్నారు. అదానీ విషయంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కూడా పునరాలోచన చేయాలని కోరారు. అమెరికా, భారత్ మధ్య ఉన్న ఒప్పదం ప్రకారం అదానీని ఆ దేశానికి అప్పగించాలని, లేకుంటే ఆయనపై ఇక్కడ విచారణ జరిపించాలని, ఈ రెండింటిలో మోదీ ఏం చేయబోతున్నారని షర్మిల ప్రశ్నించారు.3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడంతో ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అనంతరం ప్రియాంక రంగంలోకి దిగారు. ఝార?ండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది. ”ప్రజా ప్రతినిధిగా ఈ ప్రయాణం కొత్తేమో గానీ.. ప్రజల తరఫున పోరాటం నాకేం కొత్త కాదు.అది.. 1998 జనవరి 26. తల్లి సోనియా గాంధీతో కలిసి తమిళనాడులోని ఓ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ప్రియాంక. ఆ సభలో ఆమె ‘ఎల్లారుం కాంగ్రెసిక్కు ఓట్ పొడుంగల్ (అందరూ కాంగ్రెస్‌కు ఓటెయ్యండి)’ అంటూ తమిళంలో చెప్పారు. ఓ రాజకీయ సభలో వేదికపై మాట్లాడటం ఆమెకు అదే తొలిసారి. ఆమె మాట్లాడింది ఒకే ఒక్క వాక్యమైనా.. నాటి ప్రచారంలో సోనియా కంటే ఎక్కువ మంది దృష్టిని ఆకర్షించారు ప్రియాంక. అప్పటికి రాజకీయాల్లోకి అడుగుపెట్టకపోయినా తల్లి సోనియాకు అడుగడుగునా అండగా ఉంటూ వచ్చారు. ఆమెకు అడ్వైజర్‌గా ఉంటూ తల్లికి రాజకీయ ప్రసంగాల్లో సాయం చేశారు.సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం 2004లో ప్రియాంక తొలిసారి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. క్రియాశీల రాజకీయాల్లో ఉండకపోయినా.. ఆ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తల్లి సోనియా, సోదరుడు రాహుల్ గాంధీ తరఫున ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ వెలుపలా కొన్ని చోట్ల ర్యాలీల్లో కన్పించారు. అయితే, ఆమె క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టింది మాత్రం 2019లోనే..! ఆ ఏడాది జనవరిలో ఆమె ఉత్తరప్రదేశ్ తూర్పు విభాగానికి కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు.

# ఈనెల 26న మహారాష్ట్ర కొత్త సీఎం ప్రమాణస్వీకారం..!

మీడియాతో మాట్లాడారు.‘మహాయుతి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.ముఖ్యంగా మహిళా ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు మహారాష్ట్ర అంతా ఒక్కటిగా ఉంది.మహారాష్ట్ర మొత్తం మోదీ వెంట నిలిచింది. సీఎం పదవిపై మహాయుతి కూటమిలో ఎలాంటి గొడవ లేదు.పరస్పర అంగీకారంతో సీఎంను ఎన్నుకుంటాం.షిండే శివసేననే అసలు శివసేన అని ప్రజలు తీర్పిచ్చారు. ఈవీఎంలు ఒక్క మహారాష్ట్రలోనే ఎలా ట్యాంపర్ అవుతాయో ఝార?ండ్‌లో ఎందుకవవో విపక్షాలే చెప్పాలి’అని ఫడ్నవిస్ ఎద్దేవా చేశారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. మొత్తం 288 స్థానాలకు గానూ 220 స్థానాల్లో ముందంజలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఈ మేరకు ఈనెల 25న లెజిస్లేటివ్ పార్టీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో సీఎం అభ్యర్థిని ఎన్నుకోనున్నారు. ఆ తర్వాతి రోజు అంటే ఈనెల 26న కొత్త సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి.కాగా ఎన్నికల కమిషన్ డేటా ప్రకారం మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి కీలకమైన మెజారిటీని దాటేసింది. ఇక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 145 సీట్లు కావాల్సి ఉంటుంది. అయితే, ప్రస్తుతం మహాయుతి కూటమి 220 సీట్లతో ముందంజలో ఉంది. ఇందులో బీజేపీ 128 స్థానాల్లో, సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన పార్టీ 55 స్థానాల్లో, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 35 స్థానాల్లో ముందంజలో కొనసాగుతున్నాయి.ఇక ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి 51 స్థానాల్లో ఆధిక్యంతో వెనుకంజలో ఉంది. ఎంవీఏలో భాగమైన కాంగ్రెస్ పార్టీ 20 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) 16 స్థానాల్లో, శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ-ఎస్పీ) 13 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) కూడా 2 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి భారీ విజయం నమోదు చేసుకుంది. అయితే స్పష్టమైన మెజార్టీ కూటమికి వచ్చినా కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయడానికి కేవలం 72 గంటల గడువు మాత్రమే ఉండటం ఇప్పుడు మహా పాలిటిక్స్ ను మరింత రసవత్తరంగా మారుస్తున్నాయి.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ మెజార్టీతో విజయం దిశగా దూసుకెళ్తోంది. కాగా..ఇకపోతే, 288 సభ్యుల అసెంబ్లీలో మహాయుతిలోని బీజేపీ 149, శివసేన 81, ఎన్సీపీ 59 స్థానాల్లో పోటీ చేశాయి.

## హేమంత్ సోరెన్‌కే మళ్లీ సీఎం పీఠం

బీజేపీ ఆశలకు గండిపడింది. జేఎంఎం సారథ్యంలోని ‘ఇండియా’ కూటమికి సంపూర్ణ ఆధిక్యం కట్టబెట్టే దిశగా ఫలితాలు వెలువడుతున్నాయి. దీంతో జేఎంఎం చీఫ్ హేమంత్ సోరెన్ వరుసగా రెండోసారి జార్ఖాండ్ సీఎంగా పగ్గాలు చేపట్టడం దాదాపు ఖాయమైంది. గిరిజనుల ఉనికి, చొరబాట్లు, లవ్ జీహాద్ వంటి కీలకాంశాలతో బీజేపీ మునుపెన్నడూ లేనంత విస్తృత ప్రచారం సాగించినా ‘ఇండియా’ కూటమి సమర్థవంతంగా ఆ ప్రచారాన్ని తిప్పికొట్టినట్టు ఫలితాలు సూచిస్తున్నాయి.ఈసీ వెబ్‌సైట్ ట్రెండ్స్ ప్రకారం మధ్యాహ్నం 1.30 గంటల వరకూ 81 అసెంబ్లీ స్థానాల్లో జేఎంఎం కూటమి 51 స్థానాల్లోనూ, ఎన్డీయే కూటమి 29 స్థానాల్లోనూ ఆధిక్యం కొనసాగించాయి. బర్హయిత్ అసెంబ్లీ నియోజకవర్గంలో హేమంత్ సోరెన్ 17,347 ఓట్ల ఆధిక్యంతో కొనసాగుతున్నారు. ఆయన భార్య కల్పనా సోరెన్ తొలుత వెనుకబడినా విజయం వైపు దూసుకు వెళ్తున్నారు. జేఎంఎం కూటమి అభివృద్ధి కూటమికి ప్రజలు తిరిగి పట్టం కట్టారని కల్పనా సోరెన్ ఓ వైపు ఫలితాలు వెలువడుతుండగా స్పందించారు.భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య శనివారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ మొదలు కాగా, మధ్యాహ్నం 4 గంటల కల్లా కౌంటింగ్ పూర్తయ్యే అవకాశాలున్నాయని చీఫ్ ఎలక్టోరల్ అధికారి కె.రవికుమార్ తెలిపారు.ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఐ(ఎమ్ఎల్) అభ్యర్థులు మెజార్టీ స్థానాల్లో ముందంజలో ఉన్నారు. జార?ండ్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్‌ను(41) దాటి 50కి పైగా స్థానాల్లో లీడ్‌లో కొనసాగుతున్నారు. ఇక బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అభ్యర్థులు 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు.జేఎంఎం చీఫ్ హేమంత్ సోరెన్ బర్హైత్‌లో 4,921 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు.ఆయన సతీమణి గాండే అసెంబ్లీ స్థానం నుంచి 4,593 ఓట్ల వెనుకంజలో ఉన్నారు. బీజేపీకి చెందిన మునియా దేవి ఆధిక్యాన్ని కొనసాగిస్తున్నారు.ం నుంచి ఇటీవల బీజేపీలో చేరిన చంపై సోరెన్ సెరైకెలా స్థానం నుంచి వెరెకంజలో ఉన్నారు. ఆయన ప్రత్యర్థి జేఎంఎం అభ్యర్థి గణేష్ మహాలీ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గతంలో నాలుగుసార్లు జేఎంఎం తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందారు చంపైధన్మర్ స్థానం నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బాబులాల్ మరండీ ఆధిక్యంలో ఉన్నారు.బీజేపీకి చెందిన సీతా సోరెన్ జమ్తా రాలో వెనుకంజలో ఉన్నారు. ఆమెపై కాంగ్రెస్ అభ్యర్థి ఇర్ఫాన్ అన్సారీ 4 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు.అయితే జార్కండ్ అసెంబ్లీ ఎన్నికల ఎన్డీఏ కూటమి 42 నుంచి 48 స్థానాల్లో, జేఎంఎం 25 -30 స్థానాల్లో మాత్రమే గెలిచే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్స్‌లో వెల్లడైన సంగతి తెలిసిందే. ఇండి యా కూటమిలో జార?ండ్ ముక్తి మోర్చా, కాంగ్రెఎస్, రాష్ట్రీయ జన తా దళ్ (ఆర్జేడీ), కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ఉండగా.. ఎన్డీ యేలో బీజేపీ, ఆల్ జార్కండ్ స్టూడెంట్స్ యూనియన్ , జనతాదళ్ (యునైటెడ్), లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) ఉన్నాయి.

## చారిత్రాత్మకమైన తీర్పునిచ్చిన మహారాష్ట్ర ఓటర్లు

తెలంగాణాలో సైతం వ్యూహాత్మకంగా అడుగులు

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ రెడ్డి




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) :కాంగ్రెస్ పార్టీ ఉచితాలు, అబద్ధాల ప్రచారాన్ని మహారాష్ట్ర ప్రజలు తిరస్కరించి ఖచ్చితమైన గుణపాఠం చెప్పారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. మహారాష్ట్రతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి-ఎన్డిఏ విజయదుందుభి మోగించిన సందర్భంగా ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడారు. ఆర్నెళ్ళ క్రితం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్-యుపిఏ మిత్రపక్షాల పట్ల దేశ ప్రజలు కొంత సానుభూతుని చూపారని. కానీ. అతికొద్ది సమయంలోనే కాంగ్రెస్ పార్టీ కుటిలనీతిని అర్థం చేసుకున్న ప్రజలు ఆ పార్టీని బొందపెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయిన పడవగా అభివర్ణించిన సురేష్ రెడ్డి ఆ పార్టీని నమ్ముకున్న మిత్రపక్షాలను సైతం ముంచుతున్నదని ఎద్దేవ చేశారు. కాంగ్రెసును నమ్ముకున్న పాపానికి రాజకీయ కురువృద్ధుడు ఎన్సిపి నేత శరద్ పవార్, ఉద్ధవ్ శివసేన పార్టీ నిండా మునిగిందని తెలిపారు. కాంగ్రెసును నమ్ముకున్న ఏ పార్టీ మనుగడ సాధించిన ధాఖలాలు లేవన్నారు. తెలంగాణాలో అధికారంలోకి రావడం కోసం వ్యూహాత్మకంగా అడుగులువేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ అధిగమిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేద్రమోదీ పట్ల ప్రజల్లో సంపూర్ణమైన నమ్మకం ఏర్పడిందని, దానిని బాసటగా చేసుకొని తెలంగాణాలో కమలం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు. రైతులు. విద్యార్థులు. అన్ని వర్గాల నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని. ఇచ్చిన హామీలను మరిచి. నిలదీసిన ప్రజలను బెదిరింపులకు గురిచేయడం. దాడులకు పాల్పడటం చేస్తున్నారని తెలిపారు. పెద్దపల్లిలో సైతం ప్రజాప్రతినిధులు అదే పంథాను కొనసాగించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు నిస్వార్థ సేవలను అందిస్తామని సురేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు వేల్పుల రాజన్న పటేల్. దేవిడి రజినీకర్ రెడ్డి తదితర్లులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) :పెద్దపల్లి మండలం రంగాపూర్. దేవునిపల్లి. గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం రోజున స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూకొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రాల్లో రైతులకు రశీదులు ఇస్తున్నామని తెలిపారు. రైతులకు 48 గంటల్లో ధాన్యం డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ 5 రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులెవరు అధైర్యపడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుందని హామీ ఇచ్చారు. రానున్న యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేఇస్తామని చెప్పారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ చింతపండు సంపత్. మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి. మాజీ సర్పంచులు. గంట రమేష్. కలబోయిన మహేందర్.కౌన్సిలర్లు అధికారులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. బొక్కల సంతోష్, అశోక్. నరేందర్. సరయ్య సతీష్ .కార్యకర్తలు. రైతులు పాల్గొన్నారు.

## మెట్రోరైల్ ను మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు విస్తరించాలి -


## మెట్రోరైల్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సత్తన్న.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,

మెదక్ ఎం.పి.రఘునందన్ రావు లకు వినతిపత్రం అందజేత



పటాన్ చేరు (శుభోదయం న్యూస్) : మెట్రోరైల్ ను మియాపూర్ నుండి పటాన్ చెరు మీదుగా ఇస్నాపూర్ వరకు విస్తరించాలని మెట్రోరైల్ సాధన సమితి అధ్యక్షులు మాజీ ఎంఎల్ఏ కే. సత్యనారాయణ మరియు సభ్యుల అధ్వర్యంలో కేంద్రబొగ్గుగనుల శాఖా మంత్రివర్యులు కిషన్ రెడ్డి , మెదక్ ఎంపీ రఘునందన్ రావు లకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం ఇస్నాపూర్ వరకు మెట్రో రైలు ను




విస్తరించాలని ప్రతిపాదించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీ.వో లో పటాన్ చెరు వరకు మాత్రమే ప్రతిపాదించిందని , సంగారెడ్డి జిల్లాకు లాభం జరగాలంటే పారిశ్రామిక వాడ ఇస్నాపూర్ పూర్ వరకు మెట్రో ను పొడగించాల్సిందే అని మెట్రోరైల్ సాధన సమితి సభ్యులు డిమాండ్ చేయడం ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేవిధంగా చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి వర్యులను కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘురందన్ రావు ని కోరడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించినట్టు మెట్రోరైల్ సాధన సమితి సభ్యులు రుద్రారం శంకర్ , అబ్దుల్ బాసిత్, ఈర్ల రాజు ముదిరాజ్, మెట్టు శ్రీధర్, పన్యాల శ్రీనివాస్ రెడ్డి ప్రకటనలో తెలపడం జరిగింది.

# టెయిల్ ఎండ్ ప్రాంతాల ఆయకట్టు సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్

రాష్ట్ర ఐటీ పరిశ్రమల

శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) : ఆదివారం ధర్మారం మండలంలో పత్తిపాక గ్రామంలో నిర్మించు ప్రతిపాక రిజర్వాయర్ స్థలాన్ని రాష్ట్ర ఐటీ. పరిశ్రమలు. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు. ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష. ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు. మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం ద్వారా పెద్దపెల్లి జిల్లా రైతాంగానికి మేలు జరుగుతుందని ఆలోచనతో ఇక్కడి ప్రజాప్రతినిధులు నీటి పారుదల శాఖ మంత్రి. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి ప్రాథమిక పనులు ప్రారంభించామని అన్నారు. రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన స్థలం. భూ సేకరణ ప్రతిపాదనలుఇతర అంశాలతో కూడిన డిపిఆర్ తయారు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపట్టే పత్తిపాక రిజర్వాయర్ ద్వారా జిల్లాలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతూ 2 లక్షల 40 వేల ఎకరాల స్థిరీకరణతో పాటు నూతనంగా 10 వేల ఎకరాల ఆయకట్టు వస్తుందని అన్నారు. అతి తక్కువ ఖర్చుతో అధిక లాభం సమకూరే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. టెయిల్ ఎండ్ ప్రాంతాల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్ నిలుస్తుందని మంత్రి అన్నారు. గతంలో కూడా జిల్లాకు ఆయకట్టు అందించే ఎస్ ఆర్ ఎస్ పి. ఎల్లంపల్లి. వరద కాలువ. మిడ్ మానేరు. లోయర్ మానేరు డ్యామ్ ప్రాజెక్టులను తమ హయాంలోని నిర్మించామని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం కోసం స్థానిక ప్రజా ప్రతినిధులైన ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రభుత్వంపై బాగా ఒత్తిడి తీసుకొని వచ్చారని అన్నారు. పెద్దపల్లి జిల్లా రైతుల చిరకాల ఆకాంక్ష పత్తిపాక రిజర్వాయర్ నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగుల వేస్తుందని. రైతులతో సంప్రదింపులు జరుగుతూ ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తుందని. ప్రజలకు ఇచ్చిన హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గతంలో ఎన్నడు లేని విధంగా మన రైతు సోదరులు అత్యధికంగా వరి సాగు జరిగే ఉత్పత్తి సాధించారని. వరి పంటకు మద్దతు ధరతో పాటు సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు ప్రతి బస్తాకు నాలుగు నుంచి ఐదు కేజీలు తరువు పేరుతో మోసం చేశారని. తమ ప్రజా ప్రభుత్వం రాగానే తరుగు లేకుండా పూర్తి స్థాయి పంట కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి సన్న రకం ధాన్యం వడ్లకు బోనస్ రైతులకు అందుతుందని. ఈ కార్యక్రమం వల్ల రైతులు చాలా సంతోషంతో ఉన్నారని మంత్రి తెలిపారు.ఆర్థిక వనరులను సమకూరుస్తూ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని అన్నారు. మన జిల్లా నుంచి గోదావరి జిల్లాలో తరలిస్తూ ఇక్కడ ఆయకట్టు పెంచడంలో గత ప్రభుత్వాలు ఘోర వైఫల్యం పొందాయని. మన దగ్గర బ్యారేజీలు నిర్మించినా ఎటువంటి అదనపు ఆయకట్టు రాలేదని అన్నారు.ధర్మపురి నియోజకవర్గంలోనే శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ప్రభుత్వంతో మాట్లాడి యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను మంజూరు చేయించారని. తన శాసనసభ పరిధిలోని ఆరోగ్యం. పాఠశాలలు రోడ్ల నిర్మాణ పనులకు ప్రత్యేక కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు. రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, నీటిపారుదల శాఖ అధికారులు. సంబంధిత అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# బీహెచ్ఈఎల్ మెట్రో కాలనీలో ప్రైవేట్ బిల్డింగులో ఎటువంటి పర్మిషన్ లేకుండా చర్చి కార్యక్రమాలు మతమార్పిడీలు



అమీన్పూర్: (శుభోదయం న్యూస్): అమీన్పూర్ మండలం పటేల్ గూడా గ్రామ పరిధిలోగల బిహెచ్ఇఎల్ మెట్రో కాలనీలో గత కొంతకాలంగా ప్రైవేట్ బిల్డింగ్ లో ఎటువంటి పరిమిషన్ లేకుండా చర్చి కార్యక్రమాలు మతమార్పిడులు అన్యమతస్సులు నిర్వహించడం జరుగుతుంది. కావున గత కొద్ది రోజులకు ముందు మేము కాలనీ వాసులతో కలిసి ఈ యొక్క చర్చిని ఇక్కడి నుండి తీసివేయాలి కోరడం జరిగింది ఎందుకంటే ఇక్కడ హిందు ప్రజలు అధిక శాతం ఉన్న కాలనీ ఇది. అంతేకాకుండా పక్కన పురాతనమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ఉన్నందున ఈ యొక్క చర్చిని ఎటువంటి పరిమిషన్ లేకుండా మీరు నిర్వహిస్తున్నారు కాబట్టి దయచేసి తక్షణమే ఇక్కడి నుండి ఖాళీ చేయాలని చర్చికి సంబంధించిన పెద్దలను కోరడం జరిగింది అంతేకాకుండా జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం



జరిగింది. మరియు ఆర్డీవో గారికి వినిత్రపత్రం ఇవ్వడం జరిగింది. అమీన్పూర్ మండల తాసిల్దార్ గారికి వినిత పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అమీన్పూర్ పోలీస్ శాఖ సిఐకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పటేల్ గూడా గ్రామపంచాయతీ సెక్రటరీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సెక్రటరీ గారు స్పందిస్తు చర్చికి నోటీసులు జారీ చేసి చర్చికి అతికించడం జరిగింది కానీ వారు ఎలాంటి దానికి భయపడకుండా వారు చేసే కార్యక్రమాలు యధావిధిగా చేస్తున్నారు కానీ వారి పైన అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోనందున గత సంవత్సరం నుండి మేము వెయిట్ చేసి చూస్తున్నాం ఇకనైనా చర్యలు తీసుకుంటారేమో అని కానీ ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోనందున ఈరోజు అమీన్పూర్ భారతీయ జనతా పార్టీ మరియు హిందూ బంధుమిత్రులతో కలిసి ఆ యొక్క చర్చి ప్రాంతంకి వెళ్లి శాంతియుతంగా నిరసనలు తెలియజేయడం జరిగింది చర్చికి సంబంధించిన పెద్దలు మా దగ్గరికి వచ్చి మాతో ఎంతసేపటికి మాకు కొన్ని రోజుల టైం ఇవ్వండి అని మాట్లాడడం జరుగుతుంది కానీ స్వాసితంగా ఇక్కడి నుంచి చర్చిని తీస్తామని మాట చెప్పడం జరుగుతలేదు గతంలో కూడా మాకు గుడ్ ఫ్రైడే కార్యక్రమం ఉన్నది అది అయినా తర్వాత మేము ఇక్కడి నుంచి ఖాళీ చేస్తామని గ్రామ పెద్దల సమక్షంలో కాలనీ పెద్దల సమక్షంలో మాట ఇవ్వడం జరిగింది కానీ వారు చర్చిని కాళీ చేయకపోవడంతో పాటు అక్కడ ప్రార్థన కార్యక్రమాలు పెంచుతూ మరియు మత మార్పిడి కార్యక్రమాలు పెంచుతూ పోతున్నారు అంతేకాకుండా ఇతర ప్రాంతాల నుండి వందలాది జనాలను ఇక్కడికి పిలుచుకొని చర్చి కార్యక్రమాలు మరి అధికంగా నిర్వహిస్తున్నారు. ఈరోజు కూడా మాతో మాట్లాడుతూ మాకు క్రిస్మస్ పండుగ ఉంది జనవరి పండుగ ఉంది దీని తర్వాత తీస్తామని అంటున్నారు కానీ వారికి చర్చిని తీసె ఆలోచన లేదని మేము తెలుసుకొని కచ్చితంగా ఇక్కడ అన్యమతస్తులు ప్రచారం నిర్వహించకూడదు తెలియజేస్తూ అతి తొందరలో ఈ యొక్క చర్చి ఇక్కడ నుండి కాళీ చేయాలని వారికి తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పటేల్ గూడా హిందూ బంధువులు మరియు వివిధ కాలనీల వాసులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం జరిగింది. వారందరి కూడా భారతీయ జనతా పార్టీ అమీన్పూర్ మండల శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే హిందువులందరూ ఒకతాటిపై కొచ్చి ఇలాంటి అన్యమతస్తులు నిర్వహిస్తున్న మత మార్పిడి కార్యక్రమాలను అడ్డుకున్నందుకు ఇకముందు కూడా ఇలాంటి కార్యక్రమాలను అడ్డుకొని మన హిందువులందరినీ సంఘటితం చేయాలని వారందరినీ కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు అమీన్పూర్ మండల అధ్యక్షులు ఈర్ల రాజ్ ముదిరాజ్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముంబాజీపేట్ లో సిఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ): లింగంపేట్ మండలం ముంబాజీపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ సూచనల మేరకు లింగంపేట మండలంలో గల మంబాజీపేట్ గ్రామంలో లబ్ధిదారులకు సిఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో లింగంపేట్ మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ బుర్ర రామకృష్ణ గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయిని రాంలు, పార్టీ సీనియర్ నాయకుడు బుర్ర సాయ గౌడ్, యూత్ అధ్యక్షుడు బుర్ర జనార్దన్ గౌడ్, గ్రామకమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## బాలికల వసతి గృహంలో సమాచార హక్కు చట్టం పై అవగాహన



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి పట్టణం కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం నందు సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహనా సదస్సు ఆర్టిఐ స్టేట్ డైరెక్టర్ ఏంఏ సలీం ఆదేశాల మేరకు, వార్డెన్ విజయశాంతి మేడం అధ్యక్షతన సమాచార హక్కు చట్టం పై అవగాహనా కలిపించడం జరిగింది. కామారెడ్డి జిల్లా సలహాదారులు లింగమయ్య మాట్లాడుతూ,సమాచారహక్కు చట్టం అనేది ఒక వజ్రా యుధం, బ్రహ్మాస్త్రం లాంటిదని తెలియజేసారు.ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం హక్కు చట్టం 2005 బోర్డులు ఏర్పాటు చేయాలనీ, జవాబుదారితనం, పారదర్శకత ఉండాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ ట్రైనింగ్ పూర్తి చేసిన రేఖా నాయక్ కు సన్మానం చేసిన కుర్మ సాయిబాబా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలంలోని కట్టకింద తండా గ్రామానికి చెందిన రేఖా నాయక్ ఇటీవల పోలీస్ ట్రైనింగ్ పూర్తిచేసుకుని వచ్చిన సందర్భంగా వారికి ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం అనేది చదువుకు అడ్డు కాదని చాటిచెప్పిన గిరిజన యువతిని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో కట్టకింద తాండ గ్రామ అధ్యక్షుడు రతన్ నాయక్, నాయక్ కారోబరి, గ్రామ యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## సేవాలాల్ మందిర్ కు నవధాన్యాలు సమర్పించిన కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలం కట్టకింది తండా గ్రామ సేవాలాల్ మందిర్ నిర్మాణోత్సవంలో భాగంగా ఆదివారం సేవాలాల్ మందిర్ కు నవధాన్యాలు సమర్పించిన కట్టకింది తండా నాయకులు, వారితో పాటుగా ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, కట్టకింద తాండ నాయకులు కురుమ సాయిబాబా గారికి ఘనంగా శాలువాతో సన్మానించి, వారు కురుమ సాయిబాబా ను వారి ఇంటి మనిషి లాగా ప్రేమతో అభిమానించడం జరిగింది.

# అదానీ-హిండెన్ బర్గ్ కేసు..

అమెరికా అభియోగాలను రికార్డుగా పరిగణించాలని సుప్రీంలో పిటిషన్




గౌతం అదానీ- హిండెన్ బర్గ్ వివాదంపై అమెరికా కోర్టులో అభియోగాలను రికార్డులుగా పరిగణించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.అదానీ-హిండెన్ బర్గ్ కేసు.. అమెరికా అభియోగాలను రికార్డుగా పరిగణించాలని సుప్రీంలో పిటిషన్ గౌతం అదానీ- హిండెన్ బర్గ్ వివాదంపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. సౌర విద్యుత్ ప్రాజెక్టులకు ఆమోదం పొందేందుకు భారత్ లోని వివిధ రాష్ట్రాల అధికారులకు ముడుపులిచ్చారన్న ఆరోపణలపై అమెరికా కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి. అమెరికా కోర్టులో అభియోగాలను గౌతం అదానీ %-% హిండెన్ బర్గ్ కేసులో రికార్డులుగా పరిగణించాలని పిటిషనర్ కోరారు. అమెరికా కోర్టులో అభియోగాలకు గౌతం అదానీ- హిండెన్ బర్గ్ కేసుకు సారూప్యత ఉందన్నారు. అమెరికా కోర్టులో అభియోగాల నమోదుతో 'అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడిందని వెల్లడిస్తుంది. ఈ ఆరోపణలు తీవ్రమైనవి. జాతి ప్రయోజనాల రీత్యా భారత దర్యాప్తు సంస్థలు కూడా దర్యాప్తు చేపట్టాలి' అని పిటిషనర్ అభ్యర్థించారు. ఈ అంశంపై దర్యాప్తు చేస్తున్న సెబీ కూడా సమగ్ర నివేదిక సమర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## నూతన కార్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన గూడెం మధుసూదన్ రెడ్డి



పటాన్చెరు (శుభోదయం న్యూస్) : పటాన్చెరు డివిజన్ పరిధిలోని నోవాపాన్ చౌరస్తా సమీపంలో ఏర్పాటు చేసిన జెఎం ఆటోమోటివ్స్ ప్రీమియం కార్ కేర్ సెంటర్ ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి వారి నమ్మకాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడెం విక్రమ్ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంనకు విశేష స్పందన



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) : పెద్దపల్లి పట్టణంలో నందన గార్డెన్లో. ఆదివారం రోజు 700 మందితో నిర్వహించిన పట్టపద్రుల ఆత్మీయ సమ్మేళనంకు విశేష స్పందన వచ్చిన శుభ తరుణంలో కరీంనగర్. నిజామాబాద్, మెదక్. ఆదిలాబాద్. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై. పట్టభద్రులతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతూ



రాబోయే రోజుల్లో యువతకు నైపుణ్యాలు కల్పించి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి అవకాశాలు వచ్చేలా స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేస్తానని అన్నారు. అలాగే నిరుద్యోగులకు త్వరలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయంలో అవసరమైన కాంపిటేటివ్ మెటీరియల్ అందిస్తూ ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పొందేలా కృషి చేస్తానని తెలిపారు. పట్టభద్రుల అభ్యున్నతికై పలు రంగాలలో నూతన ప్రణాళికలతో తన వంతు రాజకీయ సేవ కొనసాగిస్తానని అందుకోసం పట్టభద్రులు నమోదుకు మరొకసారి వచ్చిన అవకాశంలో భాగంగా నూతనంగా నమోదు చేసుకోవడం. తిరస్కరణకు గురైన వారు మరొకసారి నమోదు చేసుకుని పట్టభద్ర ఓటరుగా గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు.పెద్దపల్లి జిల్లా నాలుగు ఉమ్మడి జిల్లాల్లో ఐదవ స్థానంలో ఉందని. మరొకసారి వచ్చిన ఈ అవకాశంతో మొదటి స్థానంలోకి రావాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల అధినేత ఎల్లంకి శ్రీనివాస్. ప్రభుత్వ ప్లీడర్ డివిఎస్ మూర్తి. న్యాయవాది రవీందర్. మాదిగ సంఘల ప్రతినిధి అక్కపాక తిరుపతి, వైశ్య సంఘం ప్రతినిధి ఇమ్మడి రాజన్న.జేఏసీ కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్. తెలంగాణ ఐక్యవేదిక ప్రతినిధి డొంకెన రవీందర్. ఓదెల మల్లికార్జున స్వామి సభ్యులు బత్తుల రమేష్, గ్రాడ్యుయేటర్ల ప్రతినిధిగా డాక్టర్ జవ్వాజి రాజేష్. నూక శ్రీధర్.మాచర్ల నర్సింగ్. రామస్వామి. మంజుల. వెంకటమ్మ.సరితతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఏఆర్ కానిస్టేబుల్ యువతకి సన్మానం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ కట్టకింద తండాకు చెందిన యువతి మాలోత్ రేఖ ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగం పొంది ట్రైనింగ్ పూర్తి చేసుకొని గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా రేఖతోపాటు తల్లిదండ్రులను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా మాట్లాడుతూ తండాలలో ఉన్న యువతి, యువకులు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగాలు సాధించాలన్నారు. మాలోత్ రేఖ ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని అలాగే ఉద్యోగ వృత్తిలో మచ్చలేని ఉత్తమ ఉద్యోగిగా ఎదగాలని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండవాసులు తదితరులు ఉన్నారు.

## నవంబర్ 29న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్

తెలంగాణ భవన్‌లో మీడియా

సమావేశం నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



పటాన్చెరు (శుభోదయం న్యూస్) : తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27, 2001న గులాబీ జెండాను ఎగరవేసిన నాయకులు కేసీఆర్‌తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహానాయకులు కేసీఆర్ నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజని మన అందరికీ తెలుసు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం. ఆనాడు "కేసీఆర్ సచ్చుడో...తెలంగాణ తెచ్చుడో" అని తెగువ కనబరిచిన నాయకుడికి 3 కోట్ల మంది ప్రజలు ముక్త కంఠంతో అండగా నిలబడ్డారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి.. కులాలకు, మతాలకు అతీతంగా అందరినీ కలిపిన సందర్భం దీక్షా దివస్. అప్పుడున్న సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు ఛిద్రం అయ్యింది. మళ్లీ ఈ రోజు అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అవే నిర్భంధాలు, అవే అణచివేతలు, అవే దుర్భాషణలు కనిపిస్తున్నాయి అని కేటీఆర్ అన్నారు. నవంబర్ 29, నాడు అన్ని జిల్లాలో దీక్ష దివస్ చేపట్టాలని సూచించారు.

# మహారాష్ట్ర ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించిన బిజెపి కూటమి ప్రభుత్వం

### ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి సోమరపు లావణ్య



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతిపటేల్, (శుభోదయం న్యూస్) మహారాష్ట్రలో మరొకసారి 226 సీట్లతో అత్యధిక మెజార్టీతో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య ఆధ్వర్యంలో మహారాష్ట్రలో మరొకసారి 226 సీట్లతో అత్యధిక మెజార్టీతో ఎన్డీఏ భాగ్యసభ పక్షాల ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చిన శుభ సందర్భంగా స్థానిక గోదావరిఖనిలోని మెయిన్ చౌరస్తాలో రామగుండం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్తలు అందరి సమక్షంలో పెద్ద ఎత్తున బాణ సంచాలు కాలుస్తూ స్వీట్స్ పంపిణీ చేస్తూ విజయోత్స సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ



మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మహావాది రామన్న సులువ లక్ష్మీ నరసయ్య . పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అగ్రనాయకునిగా వెలుగొందుతూ భారతదేశాన్ని అఖండ భారత వైపు నడిపిస్తున్నటువంటి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో అమిత్ షా చాణక్యంలో 14 వహిహరచనలో అత్యధిక స్థానాలను పొందడం జరిగింది ఈ సందర్భంగా మహారాష్ట్ర ఓటర్ మహాశయులందరికీ పాదాభివందనము తెలియజేస్తూ వారి విజయానికి సూచికగా సీడ్స్ ప్రజలందరికీ పంచ్ పెట్టడం జరిగింది ఈ దేశంలో ఏ విధమైనటువంటి అవినీతి లేకుండా మొన్న జరిగిన మధ్యప్రదేశ్ ఎలక్షన్లు కావచ్చు రాజస్థాన్లో కావచ్చు హిమాచల్ ప్రదేశ్ ఏ రాష్ట్రంలో చూసిన నరేంద్ర మోడీకి ఓటు వేస్తాం భారతీయ జనతా పార్టీకి ఓటు వేస్తామని మరొకసారి నిరూపించిన మహారాష్ట్ర ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి ఆలోచన కనుగుణంగానే రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఈ తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరంకుశ పరిపాలన జరుగుతుందని పేదల నడ్డి విరుస్తూ పేదల ఇండ్లను కొలుస్తూ రాక్షస పరిపాలన సాగిస్తున్నారు ఆ రాక్షస పరిపాలనకు చరమగీతం పాడి ఈ తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలంగాణ ఓటర్ మహాశయులందరూ ఏ ఎన్నికలు వచ్చినా అది ఎమ్మెల్సీ ఎలక్షన్లో



కావచ్చు సర్పంచి ఎంపీటీసీ జెడ్పిటిసి ఎలక్షన్లు కావచ్చు కార్పొరేషన్ ఎలక్షన్లు కావచ్చు ఏ ఎలక్షన్లు వచ్చిన తెలంగాణ ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి భ్రమరతం పట్టి భారతీయ జనతా పార్టీ అధికారం తీసుకు వచ్చినట్లయితే ఈ దేశంలో ఏ విధంగానైతే పేదవారికి సుపరిపాలన అందిస్తున్నారు అదేవిధంగా ఈ రాష్ట్రంలో కూడా మరింత సుపరిపాలన అందించడం జరుగుతుంది. తద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే అవకాశం ఉంది కావున రాబోయే ఏ ఎలక్షన్లో అయినా తెలంగాణ ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ ఈ పట్టణం కట్టాలని ఈ సందర్భంగా వారు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగానే రామగుండం నియోజకవర్గంలో కూడా ప్రతి సీనియర్ నాయకుడు కార్యకర్తలందరూ కంకర బద్ధులై కార్యవర్గలై భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి పనిచేయాలని దానికి మేమందరము కార్యకర్తలకు అండగా ఉంటామని వారికి తెలుపునివ్వ డం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మావాది రామన్న సులువ లక్ష్మీనరసయ్య సోమారపు లావణ్య అరుణ్ కుమార్ రామగుండం కార్పొరేషన్ మాజీ ఉపాధ్యక్షులు జనగామ సాగర్ సీతకారి చంద్రశేఖర్ సప్ప నాగరాజు బూడిద రమేష్ బీమా సుధీర్ జనగామ శివరామకృష్ణ పిడుగురాళ్ల శివ కుమార్ ఎయిర్టెల్ సునీల్ పుల్లూరి మహేందర్ వీర్ల శంకర్ కుమారస్వామి పాలకుర్తి మల్లేష్ రాజేందర్ శివ ఈదునూరి మల్లేష్ మేడి రాజు శ్రావణ్ వెంకట్ అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు

పాల్గొని ఘనంగా విజయోత్సవ వేడుకలను జరుపుకోవడం జరిగింది.

# రామగుండం ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చి దిద్దడమే నా లక్ష్యం

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) :రామగుండం ప్రాంతాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చేందుకు స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గారు కృషి చేస్తున్నారు. దానిలో భాగంగా ఈ ప్రాంతానికి నర్సింగ్ కళాశాల మరియు ఇంటిగ్రేటెడ్ కళాశాలలను జీఓ నెం.183 మరియు ఇంటిగ్రేటెడ్ స్కూల్ జీఓ నెం.ఆర్‌టీ 223, జీఓ ఆర్‌టీ నెం.190 ఎస్‌ఈ(ట్రెజరీ) డిపార్ట్‌మెంట్ తేది:10%-10-%2024న మంజూరు కావడం జరిగింది. దానిలో భాగంగా నర్సింగ్ కళాశాలకు రూ.26కోట్లు మంజూరు చేసి 60సీట్లతో అనుమతి లభించింది. దీనిని పురస్కరించుకుని స్థానిక పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం 300మంది కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించిన



అనంతరం స్థానిక చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రాజ్‌ఠాకూర్ గార్లు మరియు వైద్య శాఖ మాత్యులు శ్రీ దామోదర



రేవంత్‌రెడ్డి మరియు రాష్ట్ర ఐటీశాఖ మాత్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గారు మరియు రామగుండం శాసన సభ్యులు మక్కాన్‌సింగ్ రాజనరసింహా గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం మరియు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా


రామగుండం నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, నగర మేయర్ బంగి అనీల్ కుమార్, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, టీపీసీసీ సెక్రటరీ కాల్వ లింగస్వామి గార్లు హాజరై మాట్లాడుతూ రామగుండం ప్రాంతం అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని ప్రజా శ్రేయస్సునే లక్ష్యంగా నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న మా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌పై బురద జల్లే ప్రయత్నం మరియు మతి భ్రమించి మాట్లాడుతున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో కేజీ టు పీజీ విద్య అని ప్రజలను మోసం చేయడం జరిగింది. అసత్య ప్రకటనలు చేసి కాలయాపన చేశారు. మా ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసి తద్వారా ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. అంతేకాకుండా రామగుండం ప్రాంతానికి వందల కోట్ల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. దానిలో భాగమే 800మెగావాట్ల పవర్ ప్రాజెక్టుకు రూ.8500కోట్లు కేటాయించారు. దాని ద్వారా వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. మరియు 3%ఇ%800 పవర్ ప్రాజెక్టుకు 2400మెగావాట్ల పవర్ ప్రాజెక్టుకు మంజూరు చేయించడం జరిగింది. ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి చొరవ తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి, ఐటీశాఖ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు గారికి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గార్లకు, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కా న్ సింగ్ రాజ్ ఠాకూర్ గారికి ,కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకర్ కి టైర్స్ దొంగలించిన గుర్తుతెలియని దుండగులు



జిన్నారం: (శుభోదయం న్యూస్) : జిన్నారం గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ కి టైర్స్ దొగాలించిన గుర్తు తెలియని దుండగులు జిన్నారం సమీపంలోని రంగరాములస్వామి దేవాలయం దగ్గర పని ఉన్నదని గ్రామపంచాయతీ ట్రాక్టరును రంగరాముల స్వామి దేవాలయం దగ్గర ఉంచితే తెల్లవారుజాము వెళ్లి చూస్తే గుర్తుతెలియని దుండగులు ట్రాక్టర్ టైర్లు దొంగిలించినారు.

## నూతనంగా నిర్మించిన శ్రీ జగదాంబ మాత శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి విగ్రహా ప్రతిష్టాపన







బాన్సువాడ నియోజకవర్గం, (శుభోదయం న్యూస్): మోస్రా మండలం పరిధిలోని (6) నంబర్ తండా నూతనంగా నిర్మించిన శ్రీ జగదాంబ మాత శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలలో చివరి రోజు కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధి హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా పోచారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానికులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు అనంతరం స్థానిక ప్రజలు జగదాంబ మాత శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి ఆలయానికి ప్రహరీ గోడ మరియు గ్రామంలో సిసి రోడ్డు మంజూరు చేయాలని పోచారంగారి దృష్టికి తీసుకువచ్చారు ప్రహరీ గోడను సిసి రోడ్డును మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మోస్రా మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులపై ఐఎంసీ దాడులను ఆపాలని ఎంపీకి వినతి

## ఆర్ఎంపీలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఎంపీకి విన్నపం



ఖమ్మం, (శుభోదయం న్యూస్) : ఇటీవల ఐఎం సి కి చెందిన టీం సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రాథమిక వైద్యం చేస్తున్న కొందరు ఆర్ఎంపీ డాక్టర్ లపై పెట్టిన కేసులను ఎత్తివేసే విధంగా ఐఎంసీ డాక్టర్ల బృందం సభ్యులకు సూచించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డికి గ్రామీణ



వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు విన్నవించారు.ఆదివారం ఖమ్మం ఎంపీ కార్యాలయంలో పార్లమెంటు సభ్యులు రామసాయం రఘురాంరెడ్డిని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్ తో కలిసి ప్రస్తుతం సమాజంలో గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తిస్థాయిలో వివరించారు. గ్రామాలలో గ్రామీణ వైద్యులు స్వేచ్ఛగా ప్రాథమిక వైద్యం చేసుకునేందుకు ఎంపీ రఘురాంరెడ్డి రాష్ట్రంలోని ఐఎంసీ సభ్యులతో మాట్లాడి సమస్యను పరిష్కరించవలసిందిగా సూచించారు. ఈ విషయంపై స్పందించిన ఎంపీ రఘురాంరెడ్డి ప్రభుత్వంతోపాటు ఐఎం సి డాక్టర్ల బృందంతో చర్చిస్తానని హామీ ఇచ్చినట్లు సంఘం అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## రాజ్యాంగ విరుద్ధంగా ఎస్ సి, ఎస్ టి వర్గీకరణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలి

### మెదక్ జిల్లాకు చేరుకున్న మాలాల మహా పాదయాత్ర



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) :రాజ్యాంగ విరుద్ధంగా ఎస్ సి, ఎస్ టి వర్గీకరణ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని మాల మహనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనిగిరి రవికుమార్, సామల అశోక్ కుమార్ లు పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ నాయకత్వంలో మెదక్ జిల్లాకు చేరుకున్న మాలల మహా పాదయాత్ర ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల్ని విభజించి పాలించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 25న భద్రాచలం నుండి ప్రారంభమైన మాలల మహా పాదయాత్ర 38 రోజుల పాటు వెయ్యి కిలోమీటర్లు, 16 జిల్లాలు, 35 నియోజక వర్గాలు మీదుగా డిసెంబర్ 1 న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదారాబాద్ చేరుకొని అక్కడ మాలల మహా సంగ్రామ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అగ్ర కులాల ఆధిపత్యం కోసం, రాజ్యాధికారం నుండి దూరం చేయాలని దుర్బుద్ధితో విభజించి పాలించాలనుకోవడం మూర?త్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తోపాటు అద్దంకి దయాకర్, భైరీ రమేష్, సిద్దంతుల కొండబాబు, బత్తుల లింగం, మన్నె బాబురావు, అశోధ భాస్కర్, ధార సత్యం, గోలి సైదులు, కనిగిరి రవి కుమార్, సామల అశోక్ కుమార్,మామిడి వెంకటేష్, ఏర్పుల రాంప్రసాద్,దొంతి రాజు, ప్రవీణ్ కుమార్, మన్నే శ్రీనివాస్, అనిల్ కుమార్, పసుల నర్సింగ్ రావు, మరాఠి రాజు, జోగారి యాదగిరి, అంబేద్కర్ సంగం అధ్యక్షులు పసుల నర్సింగరావు, మున్సిపల్ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, భైరం సత్య లింగం, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల అశోక్ కుమార్, నాయకులు, ఎర్పుల లక్ష్మణ్, కొరబోయిన ప్రవీణ్ కుమార్,దొంతి రాజేశ్వర్, పర్స ప్రభాకర్, చిట్టిమిళ్ల సత్యం, పర్స పోచేందర్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్, ఎర్పుల రామ్ ప్రసాద్, ఎర్పుల బాల్ రాజ్, సాయి ప్రసాద్, శాస నాగేంద్ర ప్రసాద్, చిట్టిమిళ్ల బాలు, నవీన్ కుమార్, నర్సాపురం నాగ రాజు, ప్రసాద్, స్వామి లు పాల్గొన్నారు.

## ఉత్కంఠ భరితంగా రెండో రోజు జరిగిన ఖోఖో ఆటల పోటీలు



కారంపూడి మండలం (శుభోదయం న్యూస్) : రిపోర్టర్ కె. సాగర్ : కారంపూడి బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగే 68వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ 14 సంవత్సరాల లోపు బాల బాలికల పోటీలో రెండో రోజు క్వార్టర్ ఫైనల్స్ లో బాలుర విభాగంలో చిత్తూరు జట్టు ఈస్ట్ గోదావరి జట్టుపై 10-



6, గుంటూరు జట్టు కర్నూలు జట్టుపై 10-7, విశాఖ జట్టు విజయనగరం జట్టుపై 9-8, ప్రకాశం జట్టు కడప జట్టుపై 11-6తేడాతో గెలుపొంది సెమీఫైనల్ చేరుకున్నాయి బాలికల విభాగంలో చిత్తూరు జట్టు ప్రకాశం జట్టుపై 10-6, విజయనగరం జట్టు కడప జట్టుపై 8-4, శ్రీకాకుళం జట్టు నెల్లూరు జట్టుపై 9 - 3, విశాఖపట్నం జట్టు అనంతపూర్ జట్టుపై 9-8 తేడాతో గెలుపొంది సెమీ ఫైనల్స్ చేరుకున్నాయి బాలురు సెమీ ఫైనల్లో చిత్తూరు- గుంటూరు, విశాఖ- ప్రకాశం బాలికల సెమీఫైనల్స్ చిత్తూరు - విజయనగరం,శ్రీకాకుళం- విశాఖపట్నం జట్లు మధ్య పోటీలు జరగనున్నాయి.

## డెలిగేట్, ఆల్టర్నెట్ డెలిగేట్ ఏకగ్రీవ ఎన్నిక





కారంపూడి మండలం (శుభోదయం న్యూస్) : రిపోర్టర్ కె. సాగర్ :ఒప్పిచర్ల గ్రామంలోని ఫాదర్ హైయర్ లూథరన్ చర్చ్ సిలికేసరం చర్చి నందు ప్యారిస్ డెలిగేటుగా కోటా మరియదాసును, ఆల్టర్నెటే డెలిగేట్గా రావినూతలా వెంగలరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. డెలిగేటు కోట మరియదాసు మాట్లాడుతూ చర్చి అభివృద్ధి, నిర్మాణం పూర్తి కొరకు సహాయ సహకారాలు అందిస్తానని, ఎటువంటి ప్రలోబాలకు లొంగకుండా ఆత్మన్యునత భావంతో పని చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన పెదనందిపాడు, కాకుమాను హౌసింగ్ డిపార్ట్మెంట్ ఏ.ఇ కోట మారుతీ బాబు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన డెలిగేట్, ఆల్టర్నెట్ డెలిగేట్ లకు శుభాకాంక్షలు తెలియజేసారు. మీ ఆలోచనలు,ఆశయాలు ముందు తరాలకు స్ఫూర్తిదయాకంగా ఉండాలని, అందరి మన్ననలు పొందుతూ మీరు ముందుకు సాగాలని, మీకంటూ సుస్థిర స్థానం ఈ ఫాదర్ హాయ్యర్ లుతరన్ సిలికెసరం చర్చి కమిటీ లో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.అదేవిదంగా ఈ కార్యక్రమంలో రాబోవు క్రిస్టమస్ పండుగ నెల రోజుల మాసపత్రికను స్థానిక సంఘ కాపరి రెవ చాట్ల. మహేష్ ఫణి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీ.సీ.సీ. పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఇచ్చినమాట నిలబెట్టుకున్న పత్తికొండ ఎమ్మెల్యే... కెయి శ్యామ్ కుమార్....

### బొందిమడుగులో అభివృద్ధి పనులను ప్రారంభించిన సర్పంచ్ చౌడప్ప.....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ యండ.చౌడప్ప ఆద్వర్యంలో గ్రామ సర్పంచ్ సలహా దారులు సలీంద్ర ప్రతాప్ యాదవ్ సమక్షంలో ఎన్ ఆర్ జే సి నిధులతో గ్రామంలోని సీసీ రోడ్లను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సలహా దారులు ఎస్.ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పత్తికొండ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారని గ్రామాభివృద్ధి లక్ష్యంతో గ్రామాల్లోని అభివృద్ధి కార్యక్రమాలకు పరుగులు పెట్టిస్తున్నారు.గ్రామంలో అభివృద్ధి పనులైన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను తొమ్మిది లక్షల వ్యయంతో నిర్మిస్తున్నందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని,ఇంకా బొందిమడుగుల గ్రామం నుంచి మారెళ్ళ గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జిని కూడా ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ చొరవ తీసుకుని త్వరలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.శేషయ్య. ఏ. ఈ.వెంకటేశ్వర్లు.సచివాలయం ఇంజినీర్ శంకర్.వర్క్ ఇన్స్ పెక్టర్ ప్రభాకర్ రెడ్డి.మరియు బొంది మడుగుల గ్రామ వార్డు మెంబర్ వీరేంద్ర. కాశిమ్.వడ్డే వెంకటేష్.ఉషేన్.సుదర్శన్ మరియు టిడిపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో పాము కాటుకు గురైన 10వ తరగతి బాలిక



బిట్రగుంట (శుభోదయం న్యూస్) : బోగోలు మండల కేంద్రంలో జాతీయరహదారికి ఆనుకుని ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి3.30 గంటలప్రాంతంలో పాఠశాలలోనిద్రిస్తున్న పదవతరగతిబాలిక కె. పల్లవిని పింజర పాముకాటు వేసింది. వెంటనేఅప్రమత్తమైన పాఠశాలసిబ్బంది, పామునుచంపి, అందుబాటులో ఉన్న వాహనంపై బాలికను కావలి ఏరియా వైద్యశాలకు తరలించి అవసరమైనవైద్య చికిత్సఅందించారు. అనంతరం మెరుగైన వైద్యంకోసం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్యం నిలకడగా ఉంది. ఈవిషయమైపాఠశాలప్రిన్సిపాల్ పద్మావతిమాట్లాడుతూ పాఠశాల ఆవరణలో పెద్దనీటిమడుగు ఉందని ఆహారంకోసంఆ ప్రాంతంలోసంచరించేవిషసర్పం కిటికీలోనుండి లోపలకువచ్చి గదిలోకిందపడుకొనినిద్రిస్తున్న బాలికనుకాటువేసిందన్నారు. బాలికపెద్దగా అరవడంతో సిబ్బందిఅప్రమత్తమైపామును చంపివేశారు. బాలికదగదర్తి మండలంలైన్స్ నగర్ కాలనీకి చెందినదని, బాలిక తల్లిదండ్రులకుకూడాసమాచారం ఇవ్వడంజరిగిందన్నారు. ఇటీవల కావలిశాసనసభ్యుడుదగుమాటి వెంకటకృష్ణారెడ్డి నియోజకవర్గంలోనిపరిశ్రమల ద్వారావచ్చేఆదాయంలో కొంతమేరసంక్షేమకార్యక్రమాలకు ఖర్చుచేయవలసిఉందని, ఆ మేరకునియోజకవర్గంలోని అన్ని వసతిగృహాలకుమంచాలు సరఫరాచేస్తామనితెలిపిఉన్నారని, ఆదిశగాఏర్పాట్లుచేస్తే, వసతి గృహాలలోకిందపడుకునే విద్యార్థులకుఎంతో ఉపయోగకరంగాఉంటుందని విద్యార్థులతల్లిదండ్రులుశాసనసభ్యునికివిజ్ఞప్తిచేస్తున్నారు.

## మానవత్వం మంట కలిపిన కసాయి కొడుకులు




ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - వైవి నారాయణ (శుభోదయం న్యూస్): అంజనేయస్వామీ సాక్షిగా ఆ కసాయి కొడుకులు ఆ పాపకన్నతల్లిని ఇలా నిర్లక్ష్యంగా రోడ్డుపక్కన పడేసిపోయారు.ఆ తల్లి ఆనాడు ఆ కొడుకులకోసం ఎన్నో కలలు కని పెంచి ఉంటుంది. వాళ్లను ఎలా పెంచాలీ వాళ్లకోసం ఏం చేయాలీ ఇలా ఎన్నో ఆలోచించి ఉంటుంది.ఆ పిల్లలు వేసే బుడి బుడి అడుగులను చూసి మురిసిపోయుంటుంది ,ఆ బిడ్డకు చిన్న కష్టమొస్తే తల్లి మనసు తల్లడిల్లిఉంటుంది. కానీ.. అలాంటి తల్లిని ఆ కసాయి కొడుకులు రెక్కలొచ్చాక ఇలా అర్ధరాత్రి నిర్లక్ష్యంగా రొడ్డుపక్కన పడేసి వెల్లిపోయారు.తాజాగా ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో మానవత్వం మంటగలిసే ఘటన చూపరుల హృదయాలను కదిలిస్తుంది, రెండురోజులుగా ప్రభుత్వ వైద్యశాల వద్ద గల ఆంజనేయ స్వామీ గుడి మెట్లవద్ద ఎవరో కసాయి కొడుకులు ముసలి తల్లిని పడేసిపోయారు.ఆ తల్లి నడవలేక , నోరుతెరచి అడగలేక మూగ సైగలతో ఆకలి అంటూ రోదించడం కనిపిస్తుంది, ఆ గుడికి వచ్చే భక్తులు అందించే అహారం తినలేక పోతుంది, లేవడానికి ప్రయత్నం చెస్తున్న లెయ్యలేక పోతుంది , పాపం ఆ తల్లికి నడుములు సహాకరించడంలేదు , ఎవరైన పలకరించిన తన వారు ఎవరో , తనది ఏప్రాంతమో చెప్పలేక పోతుంది , అల ఆ రోడ్డుపక్కన ఆ మాత్రుమూర్తి ఎముకలు కొరికే చలిలో రెండు రోజులుగా అల్లాడిపోతుంది , ఆ వృద్ధమహిళ పడుతున్న వేధనను చూసిన చూపరులు బాధపడటం తప్ప ఏమిచెయలేక పోతున్నారు.అధికారులైన స్పందించి ఆ మాతృమూర్తి ని ఏదైనా అనాథశరణాలయానికి లేదా వృద్దాశ్రయానికి తరలించాలని భక్తులు కోరుకొంటున్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపుకు అనూహ్య స్పందన



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర(శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని పద్మావతి అతిథి గృహమునందు పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ ఆధ్వర్యంలో ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత రక్తనాళాల పరీక్ష వైద్య శిబిరం



ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డివి మనోహర్ మాట్లాడుతూ ఉచిత మెడికల్ క్యాంపు నందు సుమారు 130 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వారిలో వారిలో 35 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించిన వైద్యులు బుధవారం వారి కొరకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ఆపరేషన్లు చేయించి తిరిగి హాస్పిటల్ వారే పామూరుకి చేర్పించుతారని ఆయన తెలిపారు. సుమారు 5000 విలువైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించిన హాస్పిటల్ వారికి, అన్ని సౌకర్యాలు కల్పించి ముందుండి నడిపిన డివి మనోహర్ ను పట్టణ ప్రజలు అభినందించారు.

## భగవద్గీత బుక్ ను అందుకున్న ఆకు పాటి వెంకటేష్



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం నందన మారేళ్ళలో కాపు బలిజ కార్తీక వనభోజనాల కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ముగ్గురు నరసింహారెడ్డి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పిడుగు బాబురావు, డాక్టర్ రామానాయుడు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగవద్గీత బుక్ ను వారి చేతుల మీదుగా డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ సాంబయ్య, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, కంచర్ల శ్రీను, ఇండ్ల నరసింహారావు, మన్నేపల్లి రమేష్ పలువురు కాపు నాయకులు పాల్గొన్నారు.

# అనుమునగిరిలో అంబరాన్నంటిన ఆర్యవైశ్య కార్తీక వనభోజనాల సంబరాలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఉగ్ర



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): శివ కేశవులకు ప్రీతికరమైన కార్తీక మాసం ఆదివారం ఉదయం 10 గంటల నుంచి కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని అనుమనగిరి లోని శ్రీ శ్రీ శివరామ బ్రహ్మేంద్ర స్వామి సన్నిధిలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల కార్యక్రమం



అత్యంత వైభవంగా ఆనందకరంగా ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించి శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు, ఊరేగింపు, పల్లకి సేవ నిర్వహించారు.

### కార్తీక వనభోజనాలకు హాజరైన డాక్టర్ ఉగ్ర

ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వనభోజనాల కార్యక్రమానికి ఆర్యవైశ్య ప్రముఖులు టిడిపి యువ నాయకుడు మెంటా నరసింహారావు మరియు పలువురు ఆర్యవైశ్య మిత్రుల విజ్ఞప్తి మేరకు డాక్టర్ ఉగ్ర ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ఆదివారం రోజున పలు కార్యక్రమాలు (బిజీ షెడ్యూల్ ) ఉన్నప్పటికీ ఆర్యవైశ్యుల ఆహ్వానం మేరకు వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొనడం, తీర్థప్రసాదాలు స్వీకరించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య మహిళలు డాక్టర్ ఉగ్రతో సెల్ఫీలు దిగి ఆనందం పంచుకున్నారు. అనంతరం 12 గంటలకు నవకాయ వంటలతో భక్తులకు కమిటీ సభ్యులు భోజన సౌకర్యం, సాయంత్రం ఐదు గంటలకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మెంటా నరసింహారావు, ఏల్చూరి బాలకొండలరావు, యాదాల వెంకట సాయి కిరణ్, డివి మనోహర్, తడికమల్ల సుబ్బారావు, దర్శి మస్తాన్ రావు,సోమిశెట్టి శ్రీనివాసులు, సోమిశెట్టి వేణుగోపాలరావు, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, కొండేటి సురేష్, పోకూరి బాల, కారం శెట్టి నారాయణ, పాబోలు శివ, విశ్వనాథుని రాజేంద్ర, గాదంశెట్టి గురు నారాయణ, పోకూరి ప్రసాద్, ముప్పసాని గణేష్, మహేష్, రాఘవ, సేగు కృష్ణయ్య, బచ్చు లీలా కృష్ణ, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సరాబుచంద్ర, సరాబు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ పొలిటికల్ స్టార్ పవన్ కళ్యాణ్
## జనసేన గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



స్టేట్ బ్యూరో– కోటేశ్వరావు (శుభోదయం న్యూస్ ): సినిమాల్లో పవర్ స్టార్ గా వెలుగొందుతున్న జనసేనాని పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో తనదైన పంథాలో ముందుకు సాగుతూ రాష్ట్ర రాజకీయాలను మాత్రమే కాకుండా దేశ రాజకీయాలను సైతం ప్రభావితం చేస్తూ ఇండియన్ పొలిటికల్ స్టార్ గా వినుతికెక్కారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన ప్రతీ చోట విజయం సాదించి వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించటం పట్ల అయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం శ్రీనివాసరావుతోటలోని జనసేన పార్టీ కార్యాలయంలో అయన విలేకరులతో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ ని అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వమంటూ కొందరు మాట్లాడిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అదే పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఆయనతో పాటూ తన పార్టీ అభ్యర్థులనే కాకుండా పక్క రాష్ట్రాల శాసనసభ్యులను సైతం గెలిపించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం ,పోరాట పటిమ , నీతీ, నిజాయితీ, దేశ ప్రజల్ని విశేషంగా ఆకర్షిస్తున్నాయన్నారు. దేశ రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ది స్ఫూర్తివంతమైన ప్రయాణమన్నారు. పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు అరుదుగా ఉంటారని అయన తెలుగువాడు అవ్వటం మనందరికీ గర్వకారణమని ఆళ్ళ హరి అన్నారు.

## మండల వ్యాప్తంగా, స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): మండల వ్యాప్తంగా 18 గ్రామపంచాయతీలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం జరిగింది అందులో భాగంగా ఆదివారం మండల విస్తరణ అధికారి మొహతాజ్ యాస్మిన్, కడ పాయపల్లె,,టక్కోలు గ్రామపంచాయతీలో జరుగుతున్న పనులను ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలో, జిల్లా కలెక్టర్, ఆదేశాలతో డిపిఓ ఉత్తురుల మేరకు స్పెషల్ శానిటేషన్ డ్రై ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని అన్ని గ్రామ పంచాయతీల్లో నిల్వ ఉన్న అపరిశుభ్రతను తొలగించి ప్రజలకు ఎలాంటి అంటూ వ్యాధులు సోకకుండా బ్లీచింగ్ పిచికారి చేయాలని అలసత్వం చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని గ్రామాల్లో ఉన్న ప్రజలు పారిశుద్ధాన్ని ప్రతిరోజు ఆయా గ్రామాలకు చెత్త సేకరణలో భాగంగా వచ్చే గ్రీన్ అంబాసిడర్ వాహనంలో హరిత రాయబారులకు అందించాలని విద్యుత్ దీపాలు, నీటి సమస్యలు లేకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు శివయ్య, వెంకటేశు, పార్లమెంట్ కార్యదర్శి,నాగ ముని రెడ్డి పాల్గొన్నారు.



## రామాలయ నిర్మాణానికి టిడిపి నేత
## కాడ చెంచయ్య నాయుడు 5000 రూపాయలు విరాళం



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్) : మండలంలోని బగ్గిడి వారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ని నిర్మల్ గిరి కాలనీలో రామాలయ గుడి నిర్మాణానికి భాకరాపేట టిడిపి పార్టీ నాయకులు కాడ చెంచయ్య నాయుడు ఆదివారము ఉదయం తన పార్టీ కార్యాలయంలో దాతల చేతికి ఐదువేల రూపాయలు విరాళం అందజేశారు కమిటీ సభ్యులు కుంభగిరి పెంచలయ్య కు నగదు అందజేశారు ఈ సందర్భంగా కాడ చెంచయ్య నాయుడు మాట్లాడుతూ భక్తి భావం దైవచింతరతో రామాలయం గుడి నిర్మాణం పనులకు ప్రతి ఒక్కరు సహకారం అందించి గుడి నిర్మాణానికి పూర్తయ్యేలా తోడబడాలన్నారు,ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామ్మోహన్ నాయుడు,రామయ్య నాయుడు. సుబ్బరాయుడు. మరికొందరు పాల్గొన్నారు.

## వింజమూరులో టీడీపీ అభినందన సభకు భారీ సన్నాహాలు

(సభా స్థలాన్ని పరిశీలించిన

ఎమ్మెల్యే కాకర్ల సురేష్,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బృదం)



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల అభినందన సభ జరిపేందుకు టీడీపీ నాయకులు సమాయత్తమవుతున్నారు. ఎన్నికలు జరిగి నాలుగు నెలల గడుస్తున్న నేపథ్యంలో డిసెంబర్ 3 వ తేదీన అభినందన సభ జరిపేందుకు నిర్ణయించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు అందుబాటులో ఉన్న వింజమూరులోని ఎస్ వి ఎస్ కళ్యాణ మండపం మరియు పక్కనే ఉన్న స్థలాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మరియు నెల్లూరు నుండి వచ్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి టీం కలిసి ఆదివారం స్థల పరిశీలన చేశారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ సభలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మరియు జిల్లా నేతలు, ఉదయగిరి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో వింజమూరు టీడీపీ మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, టీడీపీ ప్రధాన కార్యాలయం పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు గురిజాల వెంకట రమణయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు కోదూరు నాగిరెడ్డి, నేతలు గువ్వల కృష్ణారెడ్డి, పాములపాటి మాల్యాద్రి, జూపల్లి రాజారావు, వనిపెంట సుబ్బారెడ్డి, చేజర్ల భాస్కర్ రెడ్డి, పార్టీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని
## మర్యాదపూర్వకంగా కలిసిన ముల్లంగి రవీంద్ర రెడ్డి





కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): ఆదివారం ఉదయం ఎర్లీ మార్నింగ్ అవర్లో ఒంగోలు పార్లమెంటరీ నేత మా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్న గారితో మానస సరోవర హోటల్లో బ్రేక్ ఫాస్ట్ లో యూత్ జాయింట్ సెక్రటరీ ముల్లంగి రవీంద్ర రెడ్డి ఆత్మీయంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా రాజకీయ పరిణామాలపై కొంతసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో నాటారు జనార్దన్ రెడ్డి, జయప్రకాశ్, మేదగం కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు చెవి రెడ్డి తో ఆత్మీయ బ్రేక్ ఫాస్ట్ లో పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన కాపు,బలిజ కార్తీక వనభోజనాల కార్యక్రమం
## ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం నందన మారెళ్ళ లో శ్రీకృష్ణదేవరాయ కాపు ,బలిజ కార్తీక వనభోజనాల మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది.ఈ



కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాపులు బలిజలు భారీ సంఖ్యలో పాల్గొని పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు, వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ కాపు సోదరుల విజ్ఞప్తి మేరకు ఇక్కడికి రావడం కాపు సోదరుల తో కలిసి కార్తీక వనభోజనాల కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగు బాబురావు, డాక్టర్ రామానాయుడు, పాలపర్తి వెంకటేశ్వర్లు, గుత్తి వెంకటరాజా, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, మన్నేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ -
## వైద్యానికి సంక్షేమానికి పెద్ద పీట - మంత్రి డోల వెల్లడి



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- టంగుటూరు మండల పరిధిలోని తూర్పు నాయుడుపాలెంలో గల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయ స్వామి కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, భవిష్యత్తులో ప్రతి కుటుంబానికి ఆరోగ్య భీమా అందేటట్లు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ, వైద్యానికి సంక్షేమానికి పెద్ద పీట వేశామన్నారు. ఈ సందర్భంగా కొండపి నియోజకవర్గంలోని 30 మందికి 38.78 లక్షల రూపాయల చెక్కులను ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎన్డీఏ కూటమికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రణాళికా బద్ధంగా హెల్త్ ఇన్సూరెన్స్ అందరికీ కవర్ అయ్యే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా 2014 - 19 మధ్యకాలంలో చాలామందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆ రోజు వైద్య సేవలో కవర్ కాని వారందరికీ ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన తెలియజేయడం జరిగింది.

## బస్సు ఢీకొని దుర్మరణం చెందిన
## విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సవితమ్మ

ఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రి సవిత.

అధైర్య పడకండి అండగా ఉంటాం మంత్రి సవిత భరోసా .



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్) : పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని ఇస్లాపురం గ్రామానికి చెందిన విద్యార్థి వడ్డీ అఖిల్ (13) శుక్రవారం ఇస్లాపురం గ్రామం నుండి పెనుగొండ పట్టణం లోని శాంతినికేతన్ పాఠశాలకు వెళ్తుండగా పెనుగొండ పట్టణానికి చెందిన ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు విద్యార్థులను తీసుకొని వెళ్తున్న సమయంలో ఇరుకుగా ఉన్న రోడ్డు లో బస్సు డ్రైవర్ బస్సు రివర్స్ తీయడంతో వెనక వైపు ఉన్న విద్యార్థి అఖిల్ను ఢీకొనడంతో విద్యార్థి తీవ్రగాయాలతో మృతి చెందారు. విజయవాడ లో ఉన్న మంత్రి సవిత ఈ విషయం తెల్సుకొని టిడిపి నాయకులు పట్టణ కన్వీనర్ శ్రీరాములు ద్వారా ఇస్లాపురం



కట్టమీద ఇరుకుగా ఉన్న దారిని జెసిబి ద్వారా వెడల్పు చేయించారు. ఆదివారం మంత్రి సవిత ఇస్లాపురం గ్రామంలో మృతి చెందిన విద్యార్థి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు వడ్డీ నాగరాజు ,రాధమ్మ దంపతులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులు మంత్రి సవిత వద్ద బోరున విలపించారు, కుమారుడు అఖిల్ (13) శాంతినికేతన్ పాఠ శాలలో 8వ తరగతి చదువుతున్నాడు, రోజులాగే ఉదయం పాఠశాలకు వెళ్లేందుకు సైకిల్ పై బయ లుదేరాడు. గ్రామశివారులోని కట్ట వద్దకు రాగానే ముందు వెళుతున్న ఘనగిరి విద్యానికేతన్ పాఠశాల బస్సు ముందువైపు ఏదో అడ్డు రావడంతో అకస్మాత్తుగా బస్సు డ్రైవర్ బస్సును వెనకకు తెస్తూ వెనకనే ఉన్న అఖిల్ ను గమనించక సైకిల్ ను ఢీకొట్టడంతో విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ మాట్లాడుతూ అధైర్య పడకండి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం ఇస్లాపురం గ్రామంలో చేపట్టిన రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, పెనుకొండ మండల పట్టణ కన్వీనర్లు సిద్దయ్య ,శ్రీరాములు, మాజీ జెడ్పిటిసి మునిమడుగు చిన్న వెంకట రాముడు, మాజీ సర్పంచ్ అశ్వర్థనారాయణ, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, ఒకటవ వార్డ్ మూడో వార్డ్ కౌన్సిలర్ల గీతా హనుమంతు, ఎస్ ఎస్ గిరి, రామలింగ, రామకృష్ణ, హనుమన్న, శ్రీరాములు, ఎర్రక్క గారి సత్యం, సత్యం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో భక్త కనకదాస విగ్రహం ఏర్పాటు
## తిరుపతిలో కనకదాస పీఠం ఏర్పాటుకు కృషి

గుంతకల్లులో కనకదాసు కాంస్య

విగ్రహ ఆవిష్కరించిన మంత్రి సవిత



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్): అమరావతిలో శ్రీభక్త కనకదాస విగ్రహం ఏర్పాటు చేయనున్నామని, తిరుపతిలో కనకదాస పీఠం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆదివారం గుంతకల్లు పట్టణంలో శ్రీభక్త కనకదాసు కాంస్య విగ్రహాన్ని మంత్రి సవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస తన కీర్తనలు, రచనలతో సమాజంలో అసమానతలపైనా, కుల వ్యవస్థపైనా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు కనకదాస చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. అటువంటి మహానీయుని విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆ విగ్రహాన్ని తాను ఆవిష్కరించడం తన అదృష్టమన్నారు. కనకదాస వారసులవ్వడం కురబలు చేసుకున్న అదృష్టమన్నారు, మాట ఇస్తే మాట తప్పని నైజం కురబలదన్నారు. ఒకప్పుడు పాలకులుగా వెలిగిన కురబలు ఆర్థిక నిర్వహణలోనూ నిష్ణాతులన్నారు. అన్ని రంగాల్లోనూ తమదైన ముద్రవేస్తున్న కురబలు విద్యాపరంగానూ ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు.కురబ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు మంజూరుచేయనున్నామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆమె కోరారు.టీడీపీతోనే కురుబలకు రాజకీయ ప్రాధాన్యం కురవల రాజకీయ అభివృద్ధికి ఆవిర్భాం నుంచి టీడీపీ ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. గతంలో అన్న ఎన్టీఆర్, ఇప్పుడు సీఎం చంద్రబాబునాయుడు కురబలకు అండగా ఉంటూ వస్తున్నారన్నారు. గడిచిన ఎన్నికల్లో కర్నూలు,ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు ఎంపీ టిక్కెట్లు, ఒక ఎమ్మెల్యే టిక్కెట్ తో పాటు మంత్రి వర్గంలో కూడా స్థానం కల్పించారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుంతకల్లులో కురబలకు ప్రాధాన్యమివ్వాలని ఎమ్మెల్యే గుమ్మన జయరామ్ కు మంత్రి సవిత కోరారు.అమరావతిలో కనకదాస విగ్రహంఅమరావతిలో భక్త కనకదాస విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. తిరుపతిలో భక్త కనకదాస పీఠం ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబునాయుడు కలిసి అమరావతిలో భక్త కనకదాస విగ్రహానికి స్థలం కేటాయించాలని కోరగా, అందుకు ఆయన అంగీకారం తెలిపారన్నారు. తిరుపతిలో కనకదాస పీఠం ఏర్పాటుకు పీఠాధిపతి నుంచి అనుమతి తీసుకుంటే, స్థలం మంజూరు చేస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. అంతకుముందు కనకదాస విగ్రహాష్కరణ కార్యక్రమాన్ని మంత్రి సవిత జ్యోతి ప్రజల్వనచేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప, టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, సీపీఐ నాయకులు జగదీష్, జిల్లా కురుబ సంఘం నాయకులు కృష్ణమూర్తి, కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గంధ మహోత్సవానికి
## డాక్టర్ ఉగ్రను ఆహ్వానించిన ముస్లిం నాయకులు

ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): ఈనెల 28వ తేదీన కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో అత్యంత వైభవంగా జరుగు శ్రీశ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామి గంధ మహోత్సవానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఆహ్వానించిన పామూరు ముస్లిం నాయకులు, దర్గా కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాజా రహమతుల్లా,ఫేక్ హాజీ గౌస్, ముబీనా మౌలాలి, పత్తు మస్తాన్, మాచర్ల రెహమాన్, షేక్ మీరాముద్దీన్, జిలాని భాష, రహీముల్లా, ఖాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో కనకదాసు జయంతి, కార్తీక్ వనభోజనాలు
## పాల్గొన్న ఎంపీలు బీకే పార్థసారథి, పంచలింగాల నాగరాజు



శ్రీసత్యసాయిజిల్లా (శుభోదయం న్యూస్ ): కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ కేంద్రం నందు శ్రీభక్తకనకదాస 537వ జయంతి,కార్తీక వనభోజనాల కార్యక్రమం ఆదివారం కురువ సంఘం నాయకులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి,కర్నూలు పార్లమెంట్ సభ్యులు పంచలింగాల నాగరాజు , ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి కనకదాసు కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ బి.కె పార్థసారథి మాట్లాడుతూ శ్రీభక్తకనకదాస త్యాగానికి ప్రతిరూపమని సమాజంలో అసమానతలను తొలగించడానికి రాజ్యాధికారాన్ని తృజించి తన గానంతో ప్రజలను చైతన్య పరచిన మహోన్నత మహనీయులు భక్త కనకదాసు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు కురువ కులస్తులు అత్యధికంగా పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల కారణంగా ఏ విద్యార్థికి
## కళాశాలలు హాల్ టిక్కెట్లు నిరాకరించడం చేయరాదు

జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్): ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల కారణంగా ఏ విద్యార్థికి హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాకుండా నిరోధించడం చేయరాదని జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఏ డిగ్రీ, ఇంటర్మీడియట్ కళాశాలలలో అయినా విద్యార్థులకు హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాకుండా నిరోధిస్తే సంబంధిత కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామనీ, కళాశాల ఫీజు చెల్లించకపోవడం వల్ల కొంతమంది డిగ్రీ, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వకపోవడం, వారిని పరీక్షలను రాయనీకపోవడం జరుగుతోందని తమ దృష్టికి వచ్చిందన్నారు. విద్యార్థుల సర్టిఫికెట్లను ఎలాంటి హోల్డ్ చేయకూడదని ప్రభుత్వం గైడెన్స్ ఇచ్చిందని, ఎవరైనా కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థుల సర్టిఫికెట్లను హోల్డ్ చేయడం చేస్తే సంబంధిత కళాశాలను బ్లాక్ లిస్టులో పెట్టడం, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఫీజును కళాశాలల అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందని త్వరలో ప్రభుత్వం జీవో ఇవ్వడం జరుగుతుందని. కళాశాలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ కళాశాలలోనూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు పెట్టరాదని సూచించారు.

## ఫిషింగ్ బోట్‌ను ఢీకొట్టిన సబ్‌మెరైన్..




పనాజీ: ఇండియన్ నేవీకి చెందిన సబ్‌మెరైన్ ఒక ఫిషింగ్ బోట్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆ బోటులో ఉన్న మత్స్యకారుల్లో కొందరు సముద్రంలో గల్లంతయ్యారు. ఈ నేపథ్యంలో భారత నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకలు, కోస్ట్‌గార్డ్ బోట్లు, విమానంతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. గోవా తీరానికి 70 నాటికల్ మైళ్ల దూరంలో ఈ సంఘటన జరిగింది. మార్తోమా అనే ఫిషింగ్ బోట్‌ను ఇండియన్ నేవీకి చెందిన స్కార్పెన్-క్లాస్ సబ్‌మెరైన్ ఢీకొట్టింది. దీంతో 13 మంది మత్స్యకారులున్న ఆ బోటు బోల్తా పడింది. 11 మంది మత్స్యకారులను రక్షించగా ఇద్దరు గల్లంతయ్యారు. కాగా, భారత నౌకాదళానికి చెందిన ఆరు వార్ షిప్‌లు, కోస్ట్‌గార్డ్ బోట్లు, విమానంతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. సముద్రంలో గల్లంతైన ఇద్దరు మత్స్యకారుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ముంబైలోని మారిటైమ్ రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్‌తో సమన్వయం చేసుకుని అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ సంఘటనలో సబ్‌మెరైన్‌కు స్వల్పంగా డేమేజ్ కలిగినట్లు పేర్కొంది.

## అదానీతో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దు చేయాలి



హైదరాబాద్: అంతర్జాతీయంగా మళ్లీ అదానీ వ్యవహారం బయటపడిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అమెరికా నుంచి ఆఫ్రికా వరకు ఇది వెలుగు చూసిందని తెలిపారు. తెలంగాణలో అదానీ వ్యాపార సామ్రాజ్యం విస్తరించేందుకు సీఎం రేవంత్ సహకరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "మా పార్టీ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు అదానీ తెలంగాణకు రాలేదు. కాంగ్రెస్ పెద్దలకు తెలియకుండా రేవంత్‌రెడ్డి ఆయనకు రెడ్‌కార్పెట్ పరిచారా అని మండిపడ్డారు? రూ.12,400 కోట్లతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. విద్యుత్‌కు సంబంధించి ప్రాజెక్టులు అదానీకి అప్పగించేందుకు రేవంత్ ప్రయత్నించారు. స్కిల్ యూనివర్సిటీకి ఆయన రూ.100 కోట్ల విరాళం ఇచ్చారు. వ్యాపారవేత్తలు రూ.40వేల కోట్ల విరాళాలు ఉచితంగా ఇవ్వరని రాహుల్‌గాంధీ అన్నారు. జాతీయ పార్టీకి ఓ జాతీయ విధానం ఉండాలి. అదానీతో చేసుకున్న ఒప్పందాలను కెన్యా రద్దు చేసింది. మరి తెలంగాణ ప్రభుత్వ ఎందుకు ఆ నిర్ణయం తీసుకోవడం లేదు? రాహుల్‌గాంధీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయించాలని ఈ సందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల పిటిషన్లపై హైకోర్టు సంచలన తీర్పు




హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది.

## టెట్ అభ్యర్థులకు బిగ్ అలర్ట్



హైదరాబాద్: తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష నోటిఫికేషన్ ఇటీవల రిలీజైన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించి దరఖాస్తు ప్రక్రియ ఈనెల 7వ తేదీన ప్రారంభమై.. ఈ నెల 20వ తేదీన ముగిసింది. ఈక్రమంలో అభ్యర్థులు తమ అప్లికేషన్‌లో పొందుపరిచిన వివరాల్లో ఏవైనా తప్పులుంటే నవంబర్ 22వ తేదీ వరకు ఎడిట్ చేసుకునే అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టెట్ అభ్యర్థులకు దరఖాస్తులు ఎడిట్ చేసుకునే అవకాశం నేటితో ముగియనుంది. బుధవారమే దరఖాస్తు ప్రక్రియ ముగియగా తప్పులను సరిచేసుకోవడానికి ఈనెల 22 వరకు ఎడిట్ ఆప్షన్ కల్పించారు. ఇదిలా ఉంటే కొన్ని ప్రాంతాల్లో సర్వర్లు డౌన్ కావడంతో తాము అప్లై చేసుకోలేకపోయామని, దరఖాస్తు గడువు పెంచాలని కొంతమంది అభ్యర్థులు కోరుతున్నారు. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను https://tgtet2024.aptonline.in/tgtet/ సందర్శించండి.

## నదులు కనుమరుగైతే మనుగడే ప్రశ్నార్థకం



హైదరాబాద్ - నదులు కనుమరుగైతే మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల 'మూసీ పునరుజ్జీవం- ప్రక్షాళన' పేరుతో అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేస్తోంది. ఈనేపథ్యంలో పలువురి నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సోషల్‌మీడియాలో తనదైన శైలిలో స్పందించారు. "నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి. నదులను కబళిస్తే మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజారోగ్యం, పటిష్ట ఆర్థికం, పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. గానీ శాపంగా మిగిలిపోకూడదు. మూసీని ప్రక్షాళన చేయాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం ఈ తరానికే కాదు తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలిచే ప్రతి వ్యక్తికీ, ప్రతి వ్యవస్థకు ధన్యవాదాలు" అంటూ రేవంత్ భావోద్వేగంగా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# బైడెన్ దుశ్చర్య-ట్రంప్ మౌనం!




బుధవారం నాటికి ఉక్రెయిన్‌పై రష్యా ప్రారంభించిన సైనిక చర్య 1000వ రోజులో నూతన దశలో ప్రవేశించింది. రానున్న రోజుల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో అంతుపట్టడం లేదు. రష్యాలోని కురుస్క్ ప్రాంతంపై ఉక్రెయిన్ మిలిటరీ అమెరికా, బ్రిటన్ అందచేసిన మూడు వందల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను తాకే క్షిపణులను ప్రయోగించింది. దానికి ప్రతిగా తమ మీద రష్యా ఖండాంతర క్షిపణిని ప్రయోగించినట్లు జెలెన్‌స్కీ యంత్రాంగం గురువారం నాడు ఆరోపించింది. తాను ఎన్నికైతే అధికారం స్వీకరించిన 24 గంటల్లోనే ఉక్రెయిన్-రష్యా పోరును నిలిపివేస్తానని డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.తాము అందచేసిన క్షిపణులను రష్యా భూభాగం మీద ప్రయోగించవచ్చని జోబైడెన్ ప్రకటించి వేయించిన తరువాత కూడా ఆ పెద్దమనిషి ట్రంప్ మౌన ముద్ర దాల్చటం అనేక అనుమానాలకు తావిస్తున్నది.తన అనుచరులతో బైడెన్ చర్యను విమర్శించటం తప్ప బైడెన్ నిర్ణయాన్ని రద్దు చేస్తాననే మాట ట్రంప్ నోటి నుంచి వెలువడలేదు. ఎన్నికల సమయంలో చేసిన ప్రకటనలో చిత్తశుద్ధి ఉందని ఇతర నాటో దేశాలు భావిస్తే వాటిలో కొన్ని బైడెన్‌కు మద్దతు ఇచ్చేవి కాదు. బైడెన్ అధికారం ఇంకా రెండునెలల పాటు కొనసాగుతుంది.ఈ లోగా ఇంకెన్ని పిచ్చిపనులు చేస్తాడో తెలియదు. అమెరికా, ఐరోపా దేశాలు ఇచ్చిన దీర్ఘశ్రేణి క్షిపణుల ప్రయోగానికి ప్రతిగా రష్యా దాడులు చేసేందుకు సిద్ధమవుతున్నదన్న సంకేతాలతో అమెరికా, కొన్ని నాటో దేశాలు ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని తమ రాయబార కార్యాలయాలను మూసివేస్తున్నట్లు, తమ పౌరులు రక్షణ కోసం అవసరమైతే కలుగుల్లో దూరి తలదాచుకోవాలని ఆదేశాలు జారీ చేశాయి. అయితే రష్యా వైపు నుంచి వెంటనే ఎలాంటి దాడులు జరగకపోవటంతో తమ రాయబార కార్యాలయం అక్కడి నుంచే పనిచేస్తుందని అమెరికా ప్రకటించింది. జో బైడెన్ ఆకస్మికంగా ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనే చర్చ జరుగుతోంది.యుద్ధాన్ని నిలిపివేస్తానన్న ట్రంప్ ప్రకటనను వమ్ము చేసేందుకే అన్నది ఒకటి.ఉక్రెయిన్‌కు అందచేసిన నిధులు చెల్లించనవసరం లేదని కూడా నిర్ణయించినట్లు చెబుతున్నారు. ఉక్రెయిన్ సంక్షోభం తమ ఖజానాను ఖాళీ చేస్తోందని రిపబ్లికన్లు చెప్పారు. అదే సమయంలో ఈ సంక్షోభం నుంచి అమెరికా ఆయుధ కార్పొరేట్లు భారీ మొత్తాల్లో లాభాలు పిండుకున్నాయి. రానున్న రోజుల్లో కూడా అదే కొనసాగించవచ్చనే ఆయుధ లాబీ మంత్రాంగం బైడెన్ నిర్ణయం-ట్రంప్ మౌనం వెనుక ఉందని చెప్పవచ్చు. భవిష్యత్‌లో జరుగుతాయని భావిస్తున్న శాంతి చర్చలలో ఉక్రెయిన్‌కు బలం చేకూర్చేందుకే ఇదనే వాదనను మరికొందరు ముందుకు తీసుకువచ్చారు. తమ షరతులను ఆమోదించకుండా చర్చల ప్రసక్తే లేదని గతంలోనే పుతిన్ ప్రకటించిన సంగతి తెలిసిందే.అవసరమైతే రష్యా ఆధీనంలో ఉన్న ఉక్రెయిన్ ప్రాంతాలను వదులు కుంటే రాజీకుదరవచ్చని ట్రంప్ చెప్పాడు. దానికి సామ్రాజ్యవాదులు అంగీకరిస్తారన్న భ్రమలు పెట్టుకోనవసరం లేదు. రష్యా తరఫున పోరాడేందుకు పదివేల మంది ఉత్తర కొరియా సైనికులు రంగంలోకి దిగిన కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పటం ఒకసాకు తప్ప మరొకటి కాదు.నిజానికి ఈ అంశంపై ఆరోపణలు తప్ప నిర్ధారణ లేదు. దీర్ఘశ్రేణి క్షిపణుల వినియోగానికి అంగీకరించేది లేదని గతంలో నాటో కూటమి దేశాలు ప్రకటించిన దానికి బైడెన్ నిర్ణయం విరుద్ధం. ఇలా జరిగితే ఇతర దేశాలు ప్రత్యక్షంగా దాడిలో పాల్గొన్నట్లుగా భావించి తమ శత్రువులుగానే పరిగణిస్తామని, అవసరమైతే అణ్వాయుధాలను కూడా ప్రయోగించేందుకు వెనుకాడబోమని కూడా గతంలోనే రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. నాటో కూటమి దేశాలు గతంలో గీసుకున్న గీతను తామే ఉల్లంఘించి సంక్షోభాన్ని మరింతగా ఎగదోసేందుకు పూనుకోవటం తప్ప మరొకటి కాదు. ఈ పరిణామ పర్యవసానాలకు అమెరికా, దాని అడుగుజాడల్లో నడిచే దేశాలదే బాధ్యత అవుతుంది. అమెరికా చర్యపై ఐరోపా దేశాలలో మిశ్రమ వైఖరి వెల్లడైంది. నాటోలోని టర్కీతో పాటు మరికొన్ని దేశాలు వ్యతిరేకించాయి. బ్రిటన్, ఫ్రాన్సు వంటి దేశాలు సమర్థించటమే గాక తాము అందచేసిన ఆధునిక ఆయుధాలను ప్రయోగించేందుకు అనుమతించాయి. సంక్షోభాన్ని మరింత విస్తరించేందుకు ప్రాతిపదిక వేశాయి. ఇది ఒక్క ఐరోపాకే కాదు, యావత్ ప్రపంచానికి ఆందోళన కలిగించే పరిణామం.

# జల దోపిడీపై మౌన ముద్ర



తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కీలకమైన కృష్ణానదితో పాటు తుంగభద్ర, కొన్ని ఉప నదులపై నిర్మించిన శ్రీశైలం ప్రాజెక్టు మూలంగా లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయాయి. నిర్వాసితుల త్యాగాలపై నిర్మించిన శ్రీశైలం ప్రాజెక్టు మరోసారి ప్రజల జీవితాలను ఎండబెట్టబోతున్నది. శ్రీశైలం కనీస నీటి మట్టం నిబంధనలకు విరుద్ధంగా ఖాళీ అవుతున్నా మౌనంగా ఉండి ప్రభుత్వాలు రేపటి భవిష్యత్తును ప్రశ్నార్థకంలోకి నెట్టివేస్తున్నాయి. ఈ ఏడాది వర్షాలు బాగా పడ్డాయి. ఎగువ ప్రాంతం నుంచీ వరద జలాల ఉధృతి అధికంగా వచ్చింది. అందరూ భావించినట్టే రైతులు కూడా రెండు పసల్ల పంటలను సాగుచేసుకోచ్చని సంబురపడ్డారు. కానీ, పరిస్థితి ఇందుకు భిన్నంగా కన్పిస్తున్నది. శ్రీశైలం నీటిమట్టం అతివేగంగా కనిష్ఠ స్థాయికి చేరుకుంటున్నది. సాగునీటికి ఢోకా ఉండదని భావించినవాళ్లు తాగు నీటి కోసం మదన పడుతున్నారు. మళ్లీ చెలిమెలకు పని చెప్పే కాలంతో పాటు బోరుబావుల చుట్టూ బిందెలతో పరుగులు తీసేకాలం వస్తుందేమోనని భయపడుతున్నారు. దీనికి కారణం శ్రీశైలం నీటిని ఏపీలోని పోతిరెడ్డిపాడుకు తరలిస్తుండటమే. ముఖ్యంగా యంజీఎల్ఐ ప్రాజెక్టు నుంచి మిషన్ భగీరథకు నీళ్ల కేటాయిం పు జరుగుతున్నది. ఈ నీళ్లు ఆగిపోతే దక్షిణ తెలంగాణ గొంతెండుతుంది. ఉన్న కాస్త నీళ్లను సాగు అవసరాలకు వాడుకోలేక తెలంగాణ రాష్ట్రానికే కాక దేశ విదేశాలకు ఎగుమతి చేసే మామిడితోటలు, ఆయిల్‌పాం తోటలు నీటి ఎద్దడితో ఎండిపోయే ప్రమాదం ఉన్నది. తెలంగాణ ప్రభుత్వం మాత్రం రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నది. రాష్ట్రంలోని హైదరాబాద్ మినహా మిగిలిన భూ భాగమంతా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నది. దీంతో సాగునీటి ప్రాముఖ్యం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కానీ, తప్పనిసరి పరిస్థితిలో సాగునీటి గురించి ఆలోచించవలసిన అవసరం తెలంగాణ మేధావుల భుజస్కంధాలపై ఉన్నదని గుర్తుచేస్తున్నాను. ఎందుకంటే వరద జలాలను వినియోగించుకోవడంలో లోపం జరిగింది. ఉన్న జలాలను సైతం వినియోగంలో తెచ్చేందుకు ప్రభుత్వం శక్తి సామర్థ్యాలను వెచ్చించలేదు. ఉమ్మడి ఏపీలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జలయజ్ఞం పేరుతో సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. జలయజ్ఞంపై ఆరోపణలు వచ్చినా, ఆచరణలో రైతులకు కొంతమేర సాగు నీరందింది. నీళ్ల కోసం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ మొదటి ప్రయత్నంలో చెరువుల పూడికలతో పాటు గత ప్రభుత్వాలు చేపట్టిన ప్రాజెక్టుల పెండింగ్ పనులను పూర్తిచేయడంతో పాటు నూతన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి అనతికాలంలోనే రైతులకు సాగునీళ్లిచ్చారు. తద్వారా బీడు భూముల్లో పచ్చగా కళకళలాడాయి. ఒకప్పటి కరువు నేల నేడు అన్నపూర్ణ నేలగా ధాన్యపురాశులతో వెలుగొందుతున్నది. కానీ, పాలకులు మారినప్పుడు వారి ఆలోచనా విధానం మార్చుకుంటున్నారు. ఆ ఆలోచన అభివృద్ధి కోసమైతే ఫర్వాలేదు కానీ, గత పాలకులు చేసిన మంచి పనిని కొనసాగించేందుకు వెనుకాడుతుండటమే బాధాకరం. పోతిరెడ్డి పాడు నుంచి రోజుకు 24 వేల క్యూసెక్కుల నీళ్లు అంటే దాదాపు రెండు టీఎంసీల కృష్ణానది నీళ్లను తరలిస్తున్నారు. మూడు టీఎంసీల వరకు కూడా నీళ్లను తరలించే మెకానిజం పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు ఉన్నది. కానీ, మన మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకంలోని ఐదు మోటర్లలో ఒక్క అదనపు మోటరు మినహా నాలుగు మోటర్లు రోజంతా కృష్ణానది నీళ్లను ఎత్తిపోసిన 4 వేల క్యూసెక్కులకు దాటదు. కానీ, గత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఎత్తిపోతల పథకాన్ని శ్రీకారం చుట్టడం కాక తొమ్మిది బాహుబలి మోటార్లలో ఒక్క బాహుబలి మోటర్‌తోనే మొదటి రిజర్వాయర్‌లోకి నిబంధనల ప్రకారం మూడో వంతు రెండు టీఎంసీల కృష్ణా నీళ్లను ఎత్తిపోశారు. మళ్లీ ఈ ఏడాది కూడా నిబంధనల ప్రకారం రెండు టీఎంసీల నీళ్లను రిజర్వాయర్‌లోకి ఎత్తిపోయాలి. కానీ, బహుశా ప్రభుత్వం కక్ష రాజకీయాలతో తీరిక లేకుండా ఉండటంతో సాగునీటి అవసరాల సంగతి మర్చిపోయినట్టున్నది. ఏడాది కాలంలో చిన్న చిన్న పెండింగ్ పనులను పూర్తిచేసి ఉంటే ఈరోజు పోతిరెడ్డిపాడుకు దీటుగా కృష్ణానది నీళ్లతో నెర్రెలు బారిన నేలల దాహం తీర్చే అవకాశం ఉండేది. కానీ, ప్రస్తుతం 875 అడుగుల నీటి మట్టం ఉన్న పోతిరెడ్డి పాడు నుంచి నిరంతరం నీటి తరలింపు కొనసాగుతున్నది. 830 అడుగుల వద్ద తాగు నీటి అవసరాల కోసం నిల్వ ఉంచాలనే నిబంధనలున్నా, వాటిని పట్టించుకోకుండా శ్రీశైలంను ఖాళీ చేస్తున్నారు. ప్రభుత్వాలకు ముందుచూపు లేకపోవడంతోనే శ్రీశైలంలోని నీళ్లను ఖాళీ చేస్తున్నారనుకుంటే పొరపాటు పడినట్టే. ఆ తరలింపులు ఉద్దేశపూర్వకంగా జరుగుతున్నవే. ఈ జలదోపిడీపై మేధావులు, నిపుణులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# నిప్పుకు చెద పట్టదు




తెలంగాణ ప్రాంత ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను చూడలేక, ప్రత్యేక రాష్ట్రం వస్తే తప్ప మన కష్టాలు తీరవని కేసీఆర్ భావించారు. అందుకే ఆయన ఉద్యమంలో ముందు నిలబడి, ప్రజలను భాగస్వాములను చేశారు. తద్వారా యావత్ ప్రపంచం తెలంగాణ వైపు చూసింది. తెలంగాణ ఉద్యమాన్ని తన భుజాల మీదకి ఎత్తుకున్న మహా మనీషి కేసీఆర్. అంతటి మహా మనీషిపై ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవాకులు చెవాకులు పేలుతుండటం అత్యంత ఖండనీయం. నిజానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజభోగాలు అనుభవిస్తున్న ఏ ఒక్క నాయకుడూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించలేదు. అసత్య ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టి అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కేసీఆర్, కేటీఆర్‌లను టార్గెట్ చేసింది. ఎందుకంటే, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నాయకులకు కేటీఆర్ ఆ విషయాన్ని పదే పదే గుర్తుచేస్తుండటమే కారణం. ఆరు గ్యారెంటీలను నెరవేర్చకపోవడంతో కేటీఆర్ ప్రజల గొంతుకగా మారి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను గుర్తుచేస్తూ 420 హామీల లిస్టును రిలీజ్ చేయడం, ప్రభుత్వాన్ని తరచూ ప్రశ్నిస్తుండటంతో ఆయన కాంగ్రెస్ పార్టీకి కొరకరాని కొయ్యలా మారారు. అధికారంలోకి వచ్చి నెల కూడా తిరగకముందే పౌర సరఫరాల శాఖలో రూ.వెయ్యి కోట్ల కుంభకోణంతో బోణీ చేసిన కాంగ్రెస్ బాగోతాన్ని కేటీఆర్ బట్టబయలు చేశారు. అమృత్ టెండర్ల పేరిట తన బామ్మర్దికి అడ్డగోలుగా దోచిపెట్టి రూ.2 వేల కోట్ల స్కాం చేస్తే దాన్నీ బయటపెట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో పేదల కడుపు కొట్టి తమ జేబు నింపుకోవాలని చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించినందుకు కేటీఆర్ టార్గెట్ అయ్యారు. పొంగులేటి ఇంట్లో ఈడీ దాడులు జరిగి నెల గడుస్తున్నా మోదీ భక్తులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించినందుకు కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీల చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తున్నందుకు కేటీఆర్ టార్గెట్ అయ్యారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరిట చేస్తున్న రూ.4 వేల కోట్ల స్కామ్‌ను ప్రజల ముందు పెట్టినందుకు కేటీఆర్ టార్గెట్ అయ్యారు. హైదరాబాద్‌కు తాగునీరు తీసుకువచ్చే ప్లాన్ పేరిట, ప్రాజెక్టు ప్లాన్ మార్చి ప్రజల సొమ్ము రూ.4 వేల కోట్లు కొట్టేయాలని చూస్తున్న రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగట్టినందుకు కేటీఆర్ టార్గెట్ అయ్యారు. ధాన్యం కొనాలంటూ నెలరోజులుగా కల్లాల వద్ద కర్షకులు పడిగాపులు కాస్తుంటే, సమీక్ష చేసి సమస్యను పరిష్కరించే సమయం సీఎం రేవంత్‌కు లేదు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో రోగాల పాలవుతుంటే వెళ్లి పరామర్శించే తీరికా ఆయనకు లేదు. కానీ అడుగడుగునా తన అవినీతిని, ప్రభుత్వ అసమర్థతను ఎండగడుతున్న కేటీఆర్‌ను వెంటనే ఏదో ఒక కేసులో ఇరికించి జైలు పాలు చేయాలని మాత్రం ఉత్సాహంగా ఉన్నారు. ఫార్ములా ఈ-రేస్‌లో ఎలాంటి అవినీతి జరగకపోయినా కేటీఆర్ మీద కేసు పెట్టేందుకు అనుమతి ఇవ్వాలని గవర్నర్ దగ్గరికి వెళ్లటానికి మాత్రం ముఖ్యమంత్రికి సమయం ఉన్నది. నాడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలను తీసుకువచ్చేందుకు గాను అహర్నిశలు కృషిచేయడమే కేటీఆర్ చేసిన నేరమా? కేటీఆర్ ఒక ఉద్యమ నాయకుడు. ప్రజల పక్షాన పోరాడే తత్త్వం అతని రక్తంలోనే ఉన్నది. రేవంత్‌రెడ్డి ఎన్ని ఆరోపణలు చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టాలని చూసినా కేటీఆర్ భయపడే వ్యక్తి కాదు. నిప్పుకు చెద పట్టదనేది ఎంత నిజమో కేటీఆర్ నిజాయితీపరుడనేది కూడా అంతే నిజం.

# అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి
## పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, :** గౌతమ్ అదానీ కుంభకోణాన్ని అమెరికా అధికారులు బట్ట బయలు చేశారని.. వెంటనే అతన్ని అరెస్ట్ చేయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. తాజాగా ఆయన గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అదానీ పై వచ్చినటువంటి అవినీతి ఆరోపణలపై విచారన జరిపేందుకు తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. అదానీ దాదాపు రూ.2వేల కోట్ల మేర లంచాలు పంచారు. ఆయన అవినీతిపై రాహుల్ గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవ్వరూ స్పందించలేదు. అర్హత లేకపోయినా అదానికీ రూ.వేల కోట్లు రుణాలు ఇచ్చారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ అండతో అనేక విమానాశ్రయ కాంట్రాక్టులు దక్కించుకొని అవినీతి సామ్రాజ్యం స్థాపించారు. 2014 తరువాత అదానీ సంపద ఎలా పెరిగిందో చూశాం. రూ.100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పి సీఎంలను జైలులో వేశారు. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడిన అదానీపై చర్యలు ఏవి అని ప్రశ్నించారు మహేష్ కుమార్ గౌడ్.

## ఐదోసారి ముఖ్యమంత్రిగా వస్తా.. చంద్రబాబు కీలక వ్యాఖ్యలు




**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు దాదాపు 10 రోజుల నుంచి జరుగుతున్న విషయం తెలిసిందే. ఇవాళ చివరి రోజు సీఎం చంద్రబాబు పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు మంచి చేస్తే మళ్లీ మళ్లీ గెలిపిస్తారని పేర్కొన్నారు. ఐదోసారి ముఖ్యమంత్రిగా వస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం చంద్రబాబు 4.0ను చూస్తున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రజలు కూడా ఇందుకు సహకరించాలన్నారు. కొన్ని రాష్ట్రాల్లో 30 ఏళ్లుగా ఒకే పార్టీ పాలిస్తోంది. ఇక్కడ కూడా అదే రకమైన పాలన ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. డిసెంబర్ లో అమరావతి పనులను ప్రారంభించి మూడేళ్లలో రాజధానికి ఓ రూపం తీసుకొస్తామని తెలిపారు సీఎం చంద్రబాబు. ముఖ్యంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆలిండియా ఆఫీసర్ల క్వార్టర్స్, గ్రూప్-డి, గ్రూప్ -బి 9 నెలల్లో గెజిటెడ్ ఆఫీసర్ల క్వార్టర్లు, ఎన్జీవో, ఆలిండియా సర్వీసెస్ భవనాలు పూర్తి అవుతాయని వెల్లడించారు. డిసెంబర్ నుంచి గేర్ మారుస్తానని.. మీరు నాతో పని చేయాలన్నారు. అమరావతి ఇప్పటివరకు పూర్తయితే.. సంవత్సరానికి రూ.10వేల నుంచి రూ.15వేల కోట్లు వచ్చేవి అన్నారు చంద్రబాబు.

# పంటల బోనస్ బోగస్ గా మారింది..



పంటల బోనస్ బోగస్ గా మారిందని మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన ఖమ్మం జిల్లాలో రైతులతో కలిసి పర్యటించి మీడియాతో మాట్లాడారు. పత్తి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఎన్నికలకు ముందు అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పారు. ఇప్పుడు దేనికి బోనస్ ఇవ్వడం లేదు. కరోనా కష్టకాలంలో కూడా జీతాలు బంద్ చేసిండు.. రైతులకు మాత్రం రైతుబంధు ఇచ్చి చూపించిండు కేసీఆర్. రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తానన్నాడు అన్ని ఎగ్గొట్టాడు. అడిగితే దబాయిస్తున్నాడు. ఇగురం లేని వ్యవసాయం చేస్తే.. వడ్లు వానలో, గడ్డి గాలిలో కొట్టుకుపోయినట్టు రేవంత్ రెడ్డి పాలన ఉంది. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేత రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మాట అంటే కేసు పెడతడంటా.. పెట్టుకో నేను అంటూనే ఉంటాను. మూసీ మురికి కంపు కంటే రేవంత్ రెడ్డి కంపు ఎక్కువైపోయింది. అదానీ గురించి ఢిల్లీ కాంగ్రెస్ ఒకటి, గల్లీ కాంగ్రెస్ ఒకటి అన్నారు. అదానీ దగ్గర రూ.100 కోట్లు తెచ్చిండు.. రేవంత్ రెడ్డిని ఏం చేయాలో రాహుల్ గాంధే చెప్పాలి. రాహుల్ గాంధీతో అంతర్గత ఒప్పందాలు చేసుకున్నాడు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో అదానీని అడుగుపెట్టనిచ్చిండా..? అదానీ అంటే క్లారిటీ ఉంది కాబట్టి తెలంగాణకు దూరం పెట్టిండు. అదానీ ఎవరెవరికీ లంచాలు ఇచ్చిన వారందరినీ అరెస్ట్ చేయాలంటున్నారు.

# తొలి ఏడాదిలోనే అర లక్ష ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ..
## జాబ్ క్యాలెండర్ విడుదల!



**హైదరాబాద్, :** తొలి ఏడాదిలోనే అర లక్ష ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేశామని..ఏడాది పొడవునా జాబ్ మేళా నిర్వహించినట్లు రేవంత్ సర్కార్ పేర్కొంది. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం దేశంలోనే వినూత్నంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు ప్రకటన చేసింది. ప్రజా పాలనలో తెలంగాణ యువత భవిత మలుపు తిరిగింది. తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీ లేక విసిగి వేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చింది.అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టారు. అప్పటివరకు పెండింగ్ లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం తొలిగించింది. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీ లేనందున యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రద్దయినవి.. వాయిదా పడ్డవి.. పెండింగ్ లో పెట్టిన ఫలితాలన్నింటినీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్ ను ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర ప్రక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చింది. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒకేసారి డీఎస్సీ వేసి 7857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది. జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీరిలో 10006 మంది ఉద్యోగాల్లో చేరారు.

## ప్రభుత్వంలో నా స్థానం 11.. మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, :** రాష్ట్ర ప్రభుత్వంలో తన స్థానం 11 అని రెవెన్యూ, గృహ, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గురువారం సెక్రటేరియట్‌లో నిర్వహించిన మీడియా చిట్‌చాట్‌లో ఆయన అనేక ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ తర్వాత స్థానంలో ఎవరు ఉన్నారని ఎదురైన ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. నా స్థానం 11 అని వివరించారు. రెండో స్థానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి కావొస్తున్న సందర్భంగా డిసెంబర్ 7లోపు మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందని పొంగులేటి వెల్లడించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే పలు కీలక బిల్లులను ఆమోదించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. కొత్త ఆర్వోఆర్ బిల్లుకు ఆమోదం తెలిపి చట్టం చేస్తామన్నారు. డిసెంబరు నుంచే కొత్త ఆర్వోఆర్ చట్టం అమల్లోకి వస్తుందని స్పష్టంచేశారు.ఇటీవల సీఎంతో జరిగిన సమావేశంలో ఆర్వోఆర్ ముసాయిదాపై స్వల్ప చర్చ జరిగిందని మంత్రి క్లారిటీ ఇచ్చారు.

# రూఫ్‌టాప్ సౌరభం!

**పీఎం సూర్య ఘర్ యోజన ఎఫెక్ట్...**
**ఆరు నెలల్లో 4 లక్షల సోలార్ కనెక్షన్లు జత**
**1.8 గిగావాట్ల సామర్థ్యం ప్లస్...**
**ఆకట్టుకుంటున్న భారీ సబ్సిడీ, రుణ సదుపాయం**
**2027 నాటికి 30 గిగావాట్ల గృహ సౌర విద్యుత్ లక్ష్యం**



పర్యావరణానుకూల 'గ్రీన్' పాలసీల పుణ్యమా అని దేశంలో సౌర విద్యుత్ రంగం వెలుగులు విరజిమ్ముతోంది. గృహాల్లో రూఫ్‌టాప్ సోలార్ కనెక్షన్లు భారీగా ఎగబాకుతున్నాయి. ముఖ్యంగా కేంద్రం అమల్లోకి తెచ్చిన పీఎం సూర్య ఘర్ ముఫ్తీ బిజ్లీ యోజన ప్రభావంతో ఈ విభాగంలో సౌర విద్యుత్ సామర్థ్యం ఆరు నెలల్లోనే రెట్టింపు కావడం విశేషం! పర్యావరణానుకూల 'గ్రీన్' పాలసీల పుణ్యమా అని దేశంలో సౌర విద్యుత్ రంగం వెలుగులు విరజిమ్ముతోంది. గృహాల్లో రూఫ్‌టాప్ సోలార్ కనెక్షన్లు భారీగా ఎగబాకుతున్నాయి. ముఖ్యంగా కేంద్రం అమల్లోకి తెచ్చిన పీఎం సూర్య ఘర్ ముఫ్తీ బిజ్లీ యోజన ప్రభావంతో ఈ విభాగంలో సౌర విద్యుత్ సామర్థ్యం ఆరు నెలల్లోనే రెట్టింపు కావడం విశేషం! సోలార్ పవర్ 'టాప్'లేపుతోంది! నివాసాల్లో సౌర విద్యుత్ వాడకం జోరందుకుంది. మోదీ సర్కారు ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రతిష్టాత్మక ఫ్లాగ్‌షిప్ పథకం పీఎం సూర్య ఘర్ యోజనను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి దేశంలో దాదాపు 4 లక్షలకు పైగా గృహ సోలార్ కనెక్షన్లు కొత్తగా జతయ్యాయి. వీటి మొత్తం స్థాపిత సామర్థ్యం (ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ) 1.8 గిగావాట్లు (జీడబ్ల్యూ)గా అంచనా. ఈ ఏడాది మార్చి నాటికి నివాస రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్యం 3.2 జీడబ్ల్యూగా నమోదైంది. అంటే, దీంతో పోలిస్తే గడిచిన ఆరు నెలల కాలంలో 50 శాతం పైగా సామర్థ్యం ఎగబాకినట్లు పరిశ్రమ వర్గాల తాజా గణాంకాల్లో వెల్లడైంది. ఇదంతా పీఎం సూర్య ఘర్ స్కీమ్ చలవేనని పరిశీలకులు చెబుతున్నారు. మొత్తంమీద చూస్తే, దేశంలో రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ సామర్థ్యం 2024 మార్చి నాటికి 11.9 జీడబ్ల్యూగా ఉంది. ఇందులో అత్యధికంగా సుమారు 60 శాతం వాటా వాణిజ్య, పారిశ్రామిక విభాగాలదే!

### సబ్సిడీ పెంపు.. తక్కువ వడ్డీకే రుణం..

ఇంటి డాబాలపై సౌర విద్యుత్ సిస్టమ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వ తోడ్పాటు ఎప్పటి నుంచో ఉంది. ఖర్చు తడిసిమోపెడవుతుండటంతో ప్రజల నుండి పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. అయితే, గ్రీన్ ఎనర్జీ పాలసీపై గట్టిగా దృష్టిపెట్టిన కేంద్ర ప్రభుత్వం గృహాల్లో సోలార్ వెలుగులు పెంచేందుకు పీఎం సూర్య ఘర్ స్కీమ్‌ను తీసుకొచ్చింది. ప్రధానంగా అధిక వ్యయ సమస్యకు చెక్ పెట్టేందుకు సోలార్ మాడ్యూల్స్‌పై సబ్సిడీని 40% నుంచి 60%కి పెంచింది. 7% వడ్డీకే రుణ సదుపాయం కూడా కల్పిస్తోంది. దీంతో రూఫ్‌టాప్ సోలార్ యూనిట్లను ఏర్పాటు చేసుకునే వారి సంఖ్య గత కొన్ని నెలలుగా భారీగా పెరిగినట్లు జేఎంకే రీసెర్చ్, ఎనలిటిక్స్ తాజా నివేదికలో వెల్లడైంది. కాగా, ఈ జోరు ఇలాగే కొనసాగితే నివాస సౌర విద్యుత్ సామర్థ్య విస్తరణలో ఈ స్కీమ్ గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందనేది నిపుణుల మాట!

### ఏటా 8-10 గిగావాట్లు..

దేశంలో సౌర విద్యుత్ వినియోగాన్ని భారీగా పెంచడంలో భాగంగా 2027 నాటికి నివాస గృహాల రూఫ్‌టాప్ సోలార్ స్థాపిత సామర్థ్యాన్ని 30 గిగావాట్లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీన్ని సాధించాలంటే ఏటా 8-10 జీబ్ల్యూ వార్షిక సామర్థ్యం గల రూఫ్‌టాప్ సోలార్ యూనిట్లు జతకావాల్సి ఉంటుంది. 'మిగులు విద్యుత్‌ను తిరిగి విక్రయించడంతో సహా డిస్కమ్‌ల నుంచి అనుమతులను పొందడం విషయంలో ప్రభుత్వం నిబంధనలను సడలిస్తోంది. రుణ సదుపాయంతో పాటు ప్రజల్లో సౌర విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటుపై అవగాహన పెంచేలా చర్యలు చేపడుతుండటంతో ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతోంది' అని ఇక్రా వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ వి. పేర్కొన్నారు. ఈ స్కీమ్ ద్వారా సబ్సిడీ మొత్తాన్ని భారీగా పెంచడం, సోలార్ మాడ్యూల్స్‌పై వ్యయాలను తగ్గించడం, వినియోగదారుల్లో ఈ టెక్నాలజీ పట్ల అవగాహన పెంపొందించడం వంటి అంశాల నేపథ్యంలో రెసిడెన్షియల్ రూఫ్‌టాప్ సోలార్ మార్కెట్ వృద్ధికి పుష్కలమైన అవకాశాలున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. 'రాష్ట్ర నియంత్రణ సంస్థలు ఈ స్కీమ్ అమలుకు దన్నుగా నిలుస్తున్నాయి. గృహ సోలార్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసుకునే కస్టమర్లకు నెట్ మీటరింగ్‌ను అందిస్తున్నాయి. దీనికి తోడు తక్కువ వడ్డీకే రుణాలు లభిస్తున్నాయి. కొన్నేళ్ల క్రితం వీటి ఏర్పాటుకు రుణాలిచ్చే సంస్థలు అరకొరగానే ఉండేవి. ఇప్పుడు 25కు పైగా ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులతో పాటు ఎన్‌బీఎఫ్‌సీలు, ఫిన్‌టెక్ కంపెనీలు రుణాలిస్తున్నాయి. దీంతో నివాసపరమైన రూఫ్‌టాప్ సోలార్ మార్కెట్ పుంజుకుంటోంది' అని విక్రమ్ చెప్పారు.

### సవాళ్లున్నాయ్...

గృహాల్లో సోలార్ వినియోగాన్ని పెంచే లక్ష్యంతో మోదీ సర్కారు 2027 నాటికి కోటి ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసేందుకు ఏకంగా రూ.75,021 కోట్ల మొత్తాన్ని (ప్రభుత్వ వ్యయం) కేటాయించింది కూడా. భారత్ నిర్దేశించుకున్న పునరుత్పాదక ఇంధన లక్ష్యాలు, 2070 నాటికి కర్బన ఉద్గార రహిత (నెట్ జీరో) దేశంగా అవతరించాలన్న సంకల్పానికి సూర్య ఘర్ పథకం చేదోడుగా నిలుస్తుందని నిపుణులు విశ్లేస్తున్నారు. అయితే, ఇందుకు చాలా సవాళు పొంచి ఉన్నాయని... ముఖ్యంగా దేశీయంగా నివాస రంగానికి దేశీయ సోలార్ మాడ్యూల్స్ లభ్యతను పెంచాల్సి ఉందంటున్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా దేశంలో ఫొటోవోల్టాయిక్ సెల్, మాడ్యూల్ తయారీ సామర్థ్యం, డిమాండ్ మధ్య భారీ అంతరం ఉందని, ఈ మేరకు ప్లాంట్ల సామర్థ్యం భారీగా పెరగాల్సి ఉందనేది వారి అభిప్రాయం. చిన్న, మధ్య తరహా గృహ విద్యుత్ వినియోగదారులు ఈ స్కీమ్‌ను ఉపయోగించుకునేలా మరింత ప్రోత్సహించాలని కూడా నిపుణుల సూచిస్తున్నారు.

# ఎఐతో మత్స్యరంగానికి లాభమా?



భారత దేశంలో తరతరాలుగా కోట్లాది మందికి ఉపాధిని అందించడంతో పాటుగా ఆరోగ్యకరమైన పౌష్టిక మాంసాహారాన్ని అందిస్తున్న మత్స్యరంగం మీద కృత్రిమ మేధస్సు సునామీలా విరుచుకుపడబోతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నవంబర్ 8వ తేదీన కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ నగరంలో కేంద్ర సముద్ర జలవనరుల మత్స్యపరిశోధనా కేంద్రం (సిఎంఎఫ్ఆర్ఐ)లో నిర్వహించిన మత్స్యకారుల చైతన్య సదస్సు సందర్భంగా కేంద్ర మత్స్యశాఖ సహాయ మంత్రి జార్జి కురియన్ కృత్రిమ మేధస్సు ఆధారిత ఉపరితల డ్రైన్ యంత్ర పరికరాన్ని ప్రదర్శించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వాస్తవానికి 2024 సంవత్సర ఆరంభంలోనే జనవరి 5వ తేదీన ఇదే ప్రాంగణంలో 'నీతిఆయోగ్' జాతీయ ఉపాధ్యక్షులు సుమన్ భేరీ సమక్షంలో జరిగిన సమాలోచన సందర్భంలోనే మత్స్యరంగం అభివృద్ధికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం (కృత్రిమ మేధస్సు) సహాయంతో ఉపరితల డ్రోన్లు, రోబోటిక్ యంత్ర పరికరాలు, జలాంతర్గాముల్లాంటి' అండర్ వాటర్ డ్రోన్ల'ను ఉపయోగించుకుని దేశంలోని ఆక్వాకల్చర్, మత్స్యరంగాలలో సాధించగలిగే పురోభివృద్ధిపై మేధోమథనం జరిగింది. తొలిదశలో ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని (ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధస్సు ఎఐ) సముద్ర తీరప్రాంతాలను కలిగి ఉన్న రాష్ట్రాలలో మాత్రమే వినియోగించాలని నిర్దేశించుకున్నట్లు బహిరంగ పరుస్తున్నప్పటికీ, తదనంతర విస్తరణలో భాగంగా చేపల ఉత్పత్తితో ముడిపడి ఉన్న అన్ని ప్రక్రియలలోనూ, దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ ఉపయోగించవలసిన తప్పనిసరి పరిస్థితులు నెలకొంటాయని ఈ రంగం మీద పరిశోధనలు నిర్వహిస్తున్న మత్స్యరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొచ్చిన్‌లో కృత్రిమ మేధస్సు (ఎఐ) ఆధారిత క్రేన్ల పని తీరును ప్రదర్శించిన సందర్భంగా కేంద్ర మత్స్యశాఖ సహాయ మంత్రి ప్రస్తావించిన అంశాల సారాంశం ప్రకారం, సముద్రంలో మత్స్యకారులు పట్టిన చేపలను సునాయాసంగా ఒడ్డుకు చేర్చడానికి, చేపలవేటకు వెళ్లిన జాలర్లకు సంబంధించిన మర పడవలకు రక్షక కవచంగా వినియోగించడానికి, నడిసముద్రం లో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు ప్రమాదంలో చిక్కుకున్న సందర్భాలలో వారిని సురక్షితంగా ఒడ్డుకు చేరవేసేందుకు, సముద్రంలో చట్ట వ్యతిరేకంగా నిర్వహించే చేపల వేటను నిలువరించేందుకు, సముద్రంలోని చేపల ఆరోగ్యాలను సంరక్షించేందుకు అనుగుణంగా ఈ డ్రోన్లను వినియోగిస్తారు. ఫలితంగా సముద్రంలో చేపలుపట్టే మత్స్యకారులకు ఈ డ్రోన్లు అన్ని రకాలుగా సహాయకారిగానూ, రక్షక కవచంగానూ, శ్రమను తగ్గించే విధంగానూ, సముద్రంలో పట్టిన చేపల నాణ్యతను కాపాడే విధంగానూ, సకాలంలో సముద్రం నుండి చేపలను మార్కెట్‌కు చేర వేసేందుకుగానూ ఉపయోగపడతాయి. అంతేకాకుండా, సముద్ర గర్భంలో వినియోగించే అండర్ వాటర్ డ్రోన్ల సహకారంతో చేప పిల్లల ఆరోగ్య, ఆహార సమస్యలపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేయడంతోపాటుగా అందుకు సంబంధించిన తరుణోపాయాలను కూడా అమలుపరుస్తారు. ఈ పనుల పర్యవసానంగా నానాటికీ తగ్గుముఖం పడుతున్న సముద్రచేపల ఉత్పత్తులను ఇబ్బడిముబ్బడిగా పెంచుకోవడంవల్ల మత్స్యకారుల ఆదాయ వనరుల్లో గణనీయమైన వృద్ధిరేటును సాధించేందుకు అవకాశాలు మెరుగుపడతాయి. ఇక కృత్రిమ మేధస్సు అనుసంధానంతో నిర్వహించే రోబోటిక్ యంత్రాలు సముద్రంలో కేజ్ కల్చర్ లాంటి ఆధునిక చేపల పెంపకానికి సంబంధించిన అనేక క్లిష్టమైన విధులను ఎంతో సమర్థవంతంగానూ, సులభంగానూ నిర్వహిస్తాయి. సముద్రంలో ఆధునిక పరిజ్ఞానంతో నిర్వహించే కేజ్ కల్చర్‌ను మానవ రహిత డ్రోన్ పరికరాలు, రోబోటిక్ యంత్రాలు, అండర్ వాటర్ డ్రోన్ల సహకారంతో రిమోట్ కంట్రోల్ ఆపరేషన్ల పద్ధతిలో సముద్రతీరం నుండి నిర్వహిస్తారు. మొత్తంగా మత్స్యకారుల ప్రమేయం లేకుండానే సముద్రంలో కృత్రిమ పద్ధతులలో, కృత్రిమ మేధస్సు వినియోగంతో చేపల పెంపకానికి సంబంధించిన ప్రక్రియలన్నింటినీ నిర్వహించగలుగుతారు. మత్స్యకారులకు సహాయకారిగా ప్రారంభమయ్యే కృత్రిమ మేధస్సు అంతిమంగా మత్స్యరంగాన్ని తన గుప్పిట్లోకి బిగించుకుంటుంది. కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా సముద్ర జలవనరుల చేపల పెంపకానికి సంబంధించిన కార్యకలాపాలకు మాత్రమే పరిమితం చేయనున్నట్లుగా ఉన్నతాధికార వర్గాలు నమ్మబలుకుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని మత్స్యశాఖ రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించడానికి ఉపరితల జలవనరులకు సంబంధించిన మత్స్య రంగాలకు కూడా ఈ అత్యాధునిక ఆవిష్కరణలు పరోక్ష పద్ధతుల్లో చొరబడటం ఖాయంగా కనిపిస్తున్నది. దేశవ్యాప్తంగా విస్తరించుకుని, సాంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధికి జీవనాడిగా ఉపయోగపడుతున్న చెరువులు, కుంటలు, వాగులు, వంకలు లాంటి చిన్న నీటి వనరులలో ఎఐ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేందుకు అవకాశాలు పెద్దగా లేకపోయినప్పటికీ పెద్దపెద్ద చెరువులు, భారీజలాశయాలు, ప్రాజెక్టులకు సంబందించిన బ్యాక్ వాటర్స్‌లలోను, నీటిపారుదల ప్రాజెక్టులులాంటి నీటి వనరులలో చేపట్టి చేపల పెంపకానికి సంబంధించిన కార్యకలాపాలలో అనివార్యంగా కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక ఉపకరణాలు, అత్యాధునిక యంత్రాలు వినియోగంలోకి తీసుకురావడం అనివార్యంగా కనిపిస్తున్నది. ముఖ్యంగా మన దేశం నుండి ఇతర దేశాలకు చేపలను, చేపల ఆహారాన్ని ఎగుమతులను భారీ ఎత్తున పెంపొందించడం ద్వారా సమీప భవిష్యత్తులో లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రప్రభుత్వం సముద్ర జలాల నుండి ఉత్పత్తి చేసి ఆక్వా ఉత్పత్తులతో పాటుగా, ఉపరితల జలవనరుల నుండి చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచుకోవాలని ఆలోచిస్తున్నది. ప్రధాన మంత్రి పెంట చేపట్టి అమలుపరుస్తున్న పిఎంఎంఎస్‌వై, పిఎంఎంకెఎస్ఎస్‌పై ద్వారా అమలు చేస్తున్న పథకాలకు సంబంధించిన అంతర్గత లక్ష్యాలు కూడా ఇందుకు అనుకూలంగానే ఉన్నాయి. ఉపరితల జలవనరుల నీటి విస్తీర్ణంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తున్న తెలంగాణ లాంటి కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలోని రిజర్వాయర్లు, నీటిపారుదల ప్రాజెక్టులలో అత్యాధునిక పద్ధతులను అమలు పరచడం ద్వారా చేపల ఉత్పత్తిని భారీ యెత్తున పెంచేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. ప్రతి హెక్టారుకు కనీసం మూడు నుండి ఐదు టన్నుల చేపలను పెంచేందుకు అవకాశాలున్నప్పటికీ, తెలంగాణలో మాత్రం హెక్టారుకు టన్ను చేపలను కూడా ఉత్పత్తి చేయలేకపోతున్నారని, ఇందుకు ఇక్కడి సాంప్రదాయ మత్స్యకారుల్లో వృత్తి నైపుణ్యం లేకపోవడమే ప్రధాన కారణంగా ఈ -రంగానికి సంబంధించిన నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వాతావరణ నిధి, ఉక్రెయిన్‌పై కుదరని రాజీ



### పలు దేశాల నేతలతో మోడీ ద్వైపాక్షిక భేటీలు

రియో డీ జెనీరో: ఇక్కడ జరుగుతున్న జీ 20 సదస్సు నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఇటలీ, ఇండోనేషియా, నార్వే, పోర్చుగల్, ఈజిప్ట్, దక్షిణ కొరియా సహా పలు దేశాల నేతలతో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు చేపట్టాల్సిన చర్యలు, మార్గాలపై చర్చించారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపినాథ్, యురోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌లతో కూడా మోడీ భేటీ అయ్యారు. నైజీరియాలో రెండు రోజుల పర్యటన ముగించుకుని ఆదివారం ఇక్కడకు వచ్చిన మోడీ సోమవారం ఇటలీ ప్రధాని మెలోనితో సమావేశమై రక్షణ, భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో ఇరు దేశాల మధ్య బంధాన్ని పటిష్టపరుచుకునేందుకు గల మార్గాలపై చర్చించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు కూడా పెట్టారు. ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థల ప్రయోజనాల కోసం కూడా ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని మెలోని ఆకాంక్షించారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబౌ సుబియాంటో, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌లతో కూడా మోడీ సమావేశమయ్యారు. రోదసీ, ఇంధన రంగాల్లో కలిసి పని చేయడంపై మాక్రాన్‌తో చర్చించారు. భారత్-ఇండోనేషియా దౌత్య సంబంధాలకు 75ఏళ్ళు పూర్తయిన నేపథ్యంలో ఈ సంబంధాలను మరింత పటిష్టపరుచుకునేందుకు కృషి చేయాలని ఇరువురు నేతలు అభిలషించారు.

వాతావరణం, ఉక్రెయిన్‌పై రాని ఏకాభిప్రాయం

రియో సదస్సులో వాతావరణ మార్పులపై జరిగిన చర్చల్లో జీ 20 నేతలు ఏకాభిప్రాయానికి రావడంలో విఫలమయ్యారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలోకూడా ఈ విభేదాలు తీవ్రంగా ప్రస్ఫుటమయ్యాయి. అజర్‌బైజాన్ రాజధాని బాకూలో జరుగుతున్న కాప్ 29 చర్చల్లో ప్రతిష్టంభన నెలకొందని, దాన్ని పరిష్కరించేందుకు చొరవలు తీసుకోవాల్సిందిగా ఐక్యరాజ్య సమితి సంపన్న దేశాల నేతలకు విజ్ఞప్తి చేసింది. జి 20 సదస్సుకు ముందుగానే యుఎన్ క్లైమేట్ చీఫ్ ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. అయినా ఫలితం లేకపోయింది. ఎవరు చెల్లించాలనే విషయమై జి 20 సభ్యులు చీలిపోయారు. ఎలాంటి హామీలివ్వడానికి తిరస్కరించారు. అన్ని మార్గాలు, వనరుల నుండి లక్షలాది డాలర్లు రావాల్సిన అవసరం వుందని మాత్రమే చెప్పారు.

గాజా, లెబనాన్‌ల్లో సమగ్ర కాల్పుల విరమణలు జరగాలని జీ 20 పిలుపిచ్చింది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. అధిక సంపన్నులు, శతకోటీశ్వరులపై సమర్ధవంతమైన రీతిలో పన్నులు విధించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ కల్పించేందుకు పరస్పరం సహకరించుకోవాలని నేతలు ప్రతిన చేశారు. పన్ను అధికారుల నుండి తప్పించుకోకుండా నివారించేలా యంత్రాంగాలను కూడా రూపొందించాలని పేర్కొన్నారు.

యుద్ధాలతో పేద దేశాల ఇబ్బందులు : మోడీ

అంతర్జాతీయంగా సాగుతున్న ఘర్షణలు, యుద్ధాల కారణంగా ఆహారం, ఇంధనం, ఎరువుల సంక్షోభాలతో ప్రపంచంలోని పేద దేశాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. జీ20 సదస్సులో భాగంగా తొలి రోజున 'ఆకలి, దారిద్ర్యంపై పోరాటం'పై జరిగిన సమావేశంలో మోడీ ప్రసంగిస్తూ పేద దేశాల ఆందోళనలు, ప్రాధాన్యతల పరిష్కారానికి జీ 20 కచ్చితంగా పెద్ద పీట వేయాలని కోరారు. అప్పుడు మాత్రమే మన చర్చలు విజయవంతమవుతాయని అన్నారు. ఈ దిశగా చేపట్టే చొరవలకు భారత్ పూర్తి తోడ్పాటునందిస్తుందని చెప్పారు. ఆఫ్రికా, ఇతర ప్రాంతాల్లో ఆహార భద్రత కోసం భారత్ తీసుకున్న చర్యలను ఈ సందర్భంగా మోడీ వివరించారు. ఆహార భద్రతే కాకుండా పోషకాహారంపై కూడా దృష్టి పెట్టామన్నారు. వివిధ దేశాలకు ఆహార ధాన్యాలు పంపుతున్నామన్నారు. మహిళల నేతృత్వంలో అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించినట్లు చెప్పారు. ప్రజానుకూల నిర్ణయాలతో ముందుకు వెళుతున్న బ్రెజిల్ అధ్యక్షుడిని అభినందించారు. అంతకుముందు సదస్సును ప్రారంభిస్తూ బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా ప్రసంగించారు.

చైనా, భారత విదేశాంగ మంత్రులు భేటీ

జి 20 సదస్సులో భాగంగా చైనా, భారత విదేశాంగ మంత్రులు భేటీ అయ్యారు. కేంద్రమంత్రి జైశంకర్, చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యి తో సమావేశమయ్యారు. అనంతరం జైశంకర్ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. జి 20 సదస్సులో భాగంగా చైనా కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో సమావేశమై పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. భారత్, చైనా సరిహద్దు ప్రాంతాల్లో బలగాల చేసుకుందఉపసంహరణ విషయంలో పురోగతి చోటు ని పేర్కొన్నారు. ఇతర ప్రపంచ దేశాల పరిస్థితులపై కూడా చర్చలు జరిపామని జైశంకర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.